MBOIP248
1814

రాజకీయ నవ్వులు

డాక్టర్ ఎన్. యాదగిరి రెడ్డి



MBOIP248 1814
I
H:-8.8
N:-5.7

విద్యార్థులు-సమస్యలు

డా॥ ఎస్. యాదగిరిరెడ్డి

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భమున ప్రచురితము

ప్రచురణ : ప్రపంచ తెలుగు మహాసభలు
ఏప్రిల్, 1975

ముద్రణ :
నాట్యకళ ప్రెస్
హైదరాబాదు-500004.

వెల : వెలకు రూపాయలు

ముఖచిత్రం : శ్రీ కిలారి రాజా

ప్రతులకు
డా॥ ఎన్. యాదగిరిరెడ్డి,
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు-500004.

I

ముందు మాట

ఎన్నో ఏళ్లుగా అనుకొంటున్న ప్రపంచ తెలుగు మహాసభలు జరుగ నున్న పర్వ సమయం ఆసన్నమవుతున్నది. ప్రపంచంలోని తెలుగువారి ప్రతినిధుల నందరినీ ఒకచోట సమీకరించవలెనని పెద్ద లందరూ కన్నకలలు ఫలిస్తున్న శుభసమయమిది. రాబోయే ఉగాది రెండు వేల అయిదువందల సంవత్సరాల తెలుగు జాతి చరిత్రలో మరపురాని మధుర ఘట్టము కాగలదు.

క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దికి చెందిన శాతవాహన రాజుల కాలంనుంచి తెలుగు ప్రజలకు ఒక విశిష్టమైన చరిత్ర ఉన్నది. భారత దేశంలో తెలుగు మాట్లాడే ప్రజలు దాదాపు ఐదు కోట్లకు పైగా ఉన్నారు. హిందీ మాట్లాడే వారి తరువాతి స్థానం తెలుగువారిదే. బౌద్ధపూర్వయుగంనుంచి ఇటీవల బ్రిటిష్ సామ్రాజ్యపరిపాలనా యుగం వరకూ తెలుగువారు పెద్దఎత్తున ప్రపంచం నలుమూలలకూ వలస వెళ్లడం జరిగింది. అట్లా వెళ్లిన తెలుగువారు తమ భాషా సంస్కృతీ సంప్రదాయాలను ఆ యా జాతీయ జీవన విధానాలతో మేళవించి, వాటిని సుసంపన్నం చేస్తూఉన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన లక్ష్యం తెలుగు ప్రజల, తెలుగు అభిమానుల ప్రతినిధులను ఒక వేదికమీద సమావేశపర్చడం. జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక రంగాలలో తెలుగువారు చేయ వలసిన కృషినిగూర్చి చర్చించి, నిర్ణయించుకోవడానికి, తద్వారా

వివిధ చైతన్యస్రవంతులను ఏకోన్ముఖంచేసి మన సాంస్కృతిక సంబంధాలను దృఢతరం చేసుకోవడానికి ఈ మహాసభలు దోహదకారులు అవుతవి. అంతేకాక ఈ మహాసభలు ఆర్ద్రమైన భావసమైక్యతకు ప్రాతిపదికలై తెలుగు జాతిని సమైక్యం చేయగలవని, ఆ విధంగా జాతీయ అభ్యుదయానికి తోడ్పడగలవని విశ్వసిస్తున్నాను.

1975 ఏప్రిల్ 12 వ తేదీన తెలుగు ఉగాది రోజున ప్రారంభమై ఒక వారంరోజుల పాటు జరిగే ఈ మహాసభలలో వివిధ దేశాలనుంచీ, వివిధ రాష్ట్రాలనుంచీ, యునెస్కో-వంటి అంతర్జాతీయ సంస్థలనుంచి విచ్చేసిన ప్రముఖులు ప్రతినిధులుగానో, పరిశీలకులుగానో పాల్గొంటారు. ఈ మహాసభల సమగ్రంలో చర్చాగోష్ఠులు, ప్రదర్శనలు, ప్రచురణలు మొదలైన కార్యక్రమాలు జరుగుతాయి. దేశ విదేశాలలోని తెలుగువారి సంస్కృతి, తెలుగు భాషా సాహిత్యాల, కళల అభివృద్ధి, వైజ్ఞానిక సాంకేతిక ప్రగతి మొదలైన విషయాలపై చర్చాగోష్ఠులు జరుగుతవి. తెలుగువారి సాంస్కృతిక వైభవాన్ని వివిధ కోణాలనుంచి ప్రస్ఫుటంచేసే ఒక ప్రదర్శన ఏర్పాటు అవుతున్నది. తెలుగువారి సమగ్ర స్వరూపాన్ని సందర్శించడానికి వీలైన సంగ్రహాలయాన్ని 'మ్యూజియంను' స్థాపించడానికి ఈ ప్రదర్శన బీజభూత మవుతుంది. తెలుగువారి సంస్కృతి నిరూపించే సాంస్కృతిక కార్యక్రమాలు వారం రోజులపాటు సాగుతవి. తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలను విశదంచేసే ప్రత్యేక సంచికలు తెలుగు, ఇంగ్లీషు హిందీ, ఉర్దు భాషలలో విడుదల అవుతాయి. ఈ కార్యక్రమాలలో భాగమే ఈ గ్రంథ ప్రచురణ.

తెలుగు ప్రజలు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు మొదలైన వివిధ రంగాలలో సాధించిన ఘనవిజయాలను విశదంచేసే గ్రంథాలు అనేకం ఈ మహాసభల సమయంలో విడుదల అవుతాయి.

ఈ గ్రంథాలను రచించి, సకాలంలో మాకు అందించిన రచయిత లందరకూ నా కృతజ్ఞతలు. ఈ గ్రంథాలను ప్రచురించే భారం వహించడానికి ముందుకువచ్చిన అకాడమీల అధినేతలను అభినందిస్తున్నాను. తెలుగు వారి విశిష్టతలను విశదంచేసే ఈ గ్రంథాలు సహృదయు లందరి ఆదరణ పొందగలవని విశ్వసిస్తున్నాను. అయితే, ఇంత మాత్రం చేతనే ప్రపంచ తెలుగు మహాసభల ఆశయాలు సఫలం కాగలవని నేను అనుకోవడంలేదు. చేయవలసినది ఇంకా ఎంతో ఉంది. ఈ మహాసభల సందర్భంగా నెలకొల్పబడనున్న 'అంతర్జాతీయ తెలుగు విజ్ఞాన సంస్థ' మహాసభల ఆశయ సాధనకు పూనుకొనడమే కాక జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాలను దృఢతరం చేయగలదని నమ్ముతున్నాను.

జలగం వెంగళరావు

అధ్యక్షులు,

ప్రపంచ తెలుగు మహాసభలు

1

గాంధీ పీస్ ప్రైజ్ అవసరమా, కల్పితమా?

విద్యార్థులు - సమస్యలు

అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్టు నాలుగు దశాబ్దాల క్రితం యువకుల గురించి ఇలా అన్నాడు. "Flaming youth has become a flaming question And youth comes to us wanting to know what we may propose to do about a society that hurt so many of them". విద్యార్థులు యువకులే కాబట్టి ఈ వాక్యాలు వాళ్ళకు కూడ అన్వయిస్తాయి. విద్యార్థుల సమస్యలు విశ్వవ్యాప్తంగా 20వ శతాబ్దపు ఉత్తరార్ధంలో వెలుగులోకి వచ్చినంత విధంగా ముందెన్నడూ రాలేదు. వాళ్ళు లేవదీసిన ఉద్యమాలు ఎన్నో దేశాలలో ప్రభుత్వాలను తలక్రిందులు చేశాయి. జపాన్‌లో అమెరికా సామ్రాజ్య తత్వానికి వ్యతిరేకంగా లేవదీసిన ఉద్యమం, 1968లో మిని ప్రైంచి రివల్యూషన్ పేరుతో డిగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన ప్రదర్శనంలో విద్యార్థుల పాత్ర, 1972 వరకు వియత్నాం విషయంలో అమెరికా జోక్యం కలిగించుకుంటున్న విషయంపై ఆదేశపు విద్యార్థులు లేవదీసిన ఉద్యమాలు, జర్మనీ విశ్వవిద్యాలయాలలో విద్యా విధానంలోను పరీక్షా పద్ధతులలోను విద్యాలయ యాజమాన్యంలోను సంస్కరణలు రావాలని విద్యార్థులు చేసిన ప్రయత్నాలూ మరవరానివి.

భారతదేశ స్వాతంత్రోద్యమంలో విద్యార్థుల పాత్ర గణనీయం. 1940-42 వరకు జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో తమ చదువులకు స్వస్తి చెప్పి వానిన విద్యా విధానానికి వ్యతిరేకంగా దేవ్యాప్తంగా పాఠశాలలను, కళాశాలలను బహిష్కరించి జాతీయోద్యమంలో ముమ్మరంగా పాల్గొని చిరయశస్సును సంపాదించుకొన్నవారు మన విద్యార్థులే. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనగా 1947 నుండి విద్యార్థి ఉద్యమాలకు మన దేశంలో మలుపు వచ్చింది. పరీక్షలలో కాపీకొట్టడం మొదలుకొని క్రికెట్ బెట్టింగులలో పోలీసులపై రాళ్ళు రువ్వేవరకు ప్రతిస్పల్ప విషయంపై విద్యార్థులు ఉద్రిక్తులు కావడం మొదలుపెట్టారు. చిలికి చిలికి జల్లు వానయై నట్లు, చిన్న చిన్న విషయాలు సైతం పెద్ద పెద్ద ఉద్యమాలకు ఇంధనా లయినాయి. ఈ 28 ఏళ్ళ చరిత్రను సింహావలోకనం చేస్తే మన నాయకులు సాధించిన దానికంటే మన విద్యార్థులు లేవదీసిన ఉద్యమాలే కొట్టవచ్చినట్లుగా గోచరిస్తాయి. ఒక ప్రాంతం విద్యార్థులు వేరొక రాష్ట్రపు విద్యార్థుల కంటే 'బుద్ధిమంతులు, చక్కగా చదువుకునేవారు' అని చెప్పడానికి వీలులేకుండా దేశంలో దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ ఏదో రకంగా గొడవలు లేవదీస్తూనే వచ్చారు. కలకత్తాలో నక్సలైట్ల హింసాకాండ, మదరాసులో హిందీ వ్యతిరేకోద్యమాలు, ఢిల్లీలో బస్సు సౌకర్యంలేని కారణంతో లేవదీసిన విద్యార్థుల గొడవలు, రాజస్థాన్‌లో పరీక్షలకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలు, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఆంధ్రోద్యమాల పేరుతో గత ఆరేండ్ల నుండి జరిగిన విద్యార్థుల ఆందోళనలు మచ్చుతునకలుగా ఉదాహరించవచ్చు.

దేశంలో జరుగుతూన్న విద్యార్థి ఆందోళనలై తేనేమి, అంతర్జాతీయంగా అక్కడక్కడ తలెత్తిన విద్యార్థి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే ఈనాటి యువతరం సాంఘికాధికారంపై

తిరుగుబాటు చేస్తుందా అని అనిపిస్తోంది. అయితే పెద్దతరంపై యువ తరం చేస్తున్న తిరుగువాటు మానవ సమాజానికి కొత్తేమీకాదు. హైరోగ్లిఫిక్స్ అనే ప్రాచీన ఈజిప్టు సాంఘిక వ్యాఖ్యానాల ప్రకారం క్రీస్తుపూర్వం గ్రీసు సమాజంలో సంభవించిన రాజకీయ పతనానికి కారణాలలో ముఖ్యంగా పేర్కొనదగినది పెద్దలపై యువకులు లేవదీసిన తిరుగుబాటే. పెద్దలంటే వాళ్ళకు గౌరవం లేకపోవడం, వాళ్ళు చేసిన చట్టాలను ధిక్కరించడం మొదలైనవి ఆనాటి యువకులు చేసిన ప్రతిఘటనా చర్యలు.

గ్రీసు తత్వవేత్త సోక్రటీసు చుట్టు ఆయన తత్వ ప్రవచనాలను వినడానికి వందలాది యువకులు గుమికూడేవారట! ఆయన మాటలు విని యువకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తారన్న భయంతో అధికారులు ఆయనకు విషప్రయోగం చేసి చంపారు. అంటే యువకుల తిరుగుబాటు గురించి భయాందోళనలు మనమే కాదు-శతాబ్దాల నుండి సంఘంలోని పెద్దలు వ్యక్తం చేస్తూ వస్తూన్నారే. ఈ దృగ్విషయాన్ని (Phencmenon) నేటి సామాజిక శాస్త్రజ్ఞులు తరాలఅంతరమని (Generation gap) అంటారు. విద్యార్థుల సమస్యలను పరిశీలించే ముందు వాటికి మూల కారణాలలో ముఖ్యమైనటువంటి తరాల అంతరం గురించి తెలుసుకోవడం అవసరం

తరాలలో అంతరం, విద్యార్థుల సమస్యలు

ఒకతరం మరొకతరం మధ్య కనీసం 18 యేళ్ళ నుండి 20 యేళ్ల వరకన్నా ఉండాలంటాడు ప్రముఖ మనోవైజ్ఞానవేత్త కెనత్ కెనిస్టన్. ఆయన చేసిన పరిశోధనలలో తండ్రులను వాళ్ళ తరుణ వయస్కులైన పిల్లలను (అంటే 18 ఏళ్ళ నుండి 20 ఏళ్ళ ప్రాయములో ఉన్నవారు) రెండు తరాల ప్రతినిధులుగా ఉపయోగిం

చూడు. ఇదే విధంగా తరాలలో అంతరంపై జరిగిన ప్రదర్శనలలో చాలా మంది సామాజిక శాస్త్రజ్ఞులు ఈ వయసు తేడాను పాటిస్తూ వచ్చారు. కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు యువతరానికి ప్రతినిధులుగా పరిగణింపబడితే, వారి తల్లిదండ్రులూ, వీరి వయసుకు సమానంగా ఉండే అధికారులూ, రాజకీయ నాయకులూ, సంఘంలోని ఇతర పెద్దలూ వీళ్ళకంటే ముందు తరంలోకి చేర్చవచ్చు ఈ రెండు తరాల మధ్య ఉన్న తేడాలకు కారణాలు ఎన్నో ఉన్నాయి సంక్షిప్తంగా ఈ క్రిందివాటిని పేర్కొనవచ్చు.

1. వ్యక్తిగతధోరణులు (Concept of Privatism)

హేడన్ అనే సాంఘిక శాస్త్రజ్ఞుడు ఈ తరం యువకుల గురించి ఇలా అన్నాడు: "యువకులలో కొట్టవచ్చినట్లుగా కనబడేది వారి వ్యక్తిగత ధోరణే". ముందు తరం వారి లధికారాన్ని వాటిని ధిక్కరించడానికి కారణం వీరు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే భావన. మారుతున్న సమాజపు ధోరణులను ఏమాత్రం ఖాతరు చేయకుండ తాము పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్ళన్న అభిప్రాయంతో వీరు సంచరిస్తారన్నది యువకులు చేసే ప్రధాన నేరారోపణ. బూజుపట్టిన అభిప్రాయాలతో తుప్పుపట్టిన బుర్రలతో పరిశీలిస్తూ తమ విలువలనే తమ పిల్లలపై రుద్దాలని, తమ భావాలే సంపూర్ణములైనవని వాటినే వీరు కు. చ. తప్పకుండ పాటించాలన్న అభిప్రాయంతో ప్రవర్తిస్తారని యువకులు వీరిపై తిరుగుబాటు చేయడం సహజమనే హేడన్ అభిప్రాయపడ్డాడు.

2. ప్రాక్నైతిక ప్రాక్కల్పన (Hypothesis of Pre Morality)

జోలినర్ అనే పాశ్చాత్య సామాజిక శాస్త్రజ్ఞుడు ఇలా అంటారు! 'యువకులు సాధారణంగా ప్రాక్నైతిక దశలో ఉంటారు. వీరి మనస్తత్వం సాధారణంగా అమలులో ఉన్న చట్టాలను

సామాజిక ప్రమాణాలను ధిక్కరించాలని ఉంటుంది. ఈ విధంగా ధిక్కరించినట్లయితే దాని పర్యవసానం ఏవిధంగా ఉంటుందని వేచి చూస్తుంటారు. యువకులలో ఉన్న ఈ ధోరణిని ప్రాక్టైకల్ ప్రాక్కల్పన ద్వారా బోధించడానికి ప్రయత్నం చేశాడు హోలినర్. సర్వసాధారణంగా యువతీ యువకులలో మూడు తరంవారి విలువల వ్యవస్థపై, సామాజిక పరిధిలపై, వారు చేసిన చట్టాలపై నమ్మకం ఉండదు. దీని మూలంగా ఇరుతరాల మధ్య సంఘర్షణ ఏర్పడుతుంది.వారి విలువలను పరిశీలించి తమ పరీక్షలలో ఆ విలువలు ఎంతవరకు నిలుస్తాయన్న దృష్టితో వీరు తారుమారు చేస్తారన్న అభిప్రాయాన్ని హోలినర్ వెలిబుచ్చాడు.

3. విద్యార్థులలో వ్యాప్తి చెందుతున్న 'డ్రగ్ సంస్కృతి' (Drug culture)

తరాల మధ్య తేడాలకు మరొక కారణం-ఈనాటి యువతీ యువకులు మత్తు మందులు తీసుకొనే అలవాటుని కొందరు సాంఘిక శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత సమస్యలతో, సాంఘిక సమస్యలతో సతమతమయ్యే యువతీ యువకులు నల్లమందు, మారువాణ, L S D లాంటి మత్తు పదార్థాలలో ఏదో గమ్మత్తు ఉందన్న దృష్టితో వీటికి అలవాటుపడడం పరిపాటి అయిపోయింది. ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో ఈ అలవాటు ఉధృతమవుతున్నట్లు కనిపిస్తున్న, ఇంకా ఎంతో మంది ప్రముఖ శాస్త్రజ్ఞుల సర్వేల ద్వారా వెల్లడయింది. మత్తు పదార్థాలను తీసుకోవడం వినూత్న అనుభూతితో ప్రారంభమైనప్పటికీ రాను రాను అది ఒక దురలవాటై కూర్చొంటుంది. మొదటి దశలో విద్యార్థులు తమ సమ వయస్క సమూహాలలో 'కూల్' అనిపించుకొనే దృష్టితో ఈ మత్తు మందులను సేవిస్తారు. ఇదొక స్వయం శిక్ష (Self Punishment) ప్రక్రియ అని మనోవిజ్ఞానులు అభిప్రాయపడ్డారు. అంటే కాకుండ 'డ్రగ్స్' తీసు

కొంటున్నప్పుడు తమ పెద్దలను, తల్లిదండ్రులను ధిక్కరిస్తున్నాం కదా అనే సంతృప్తి ఈ యువతీ యువకులలో ఏర్పడుతుందట. దీనిని వ్యక్తిగతదృగ్విషమనడంకంటే సామూహిక అనుభూతి అనడం (cult experience) సముచితం.

4. తాదాత్మ్య రూపీకరణం (Identity Formation)

ఎరిక్ ఎరిక్సన్ అనే మేధావి ఈ రోజు మనకు గోచరిస్తున్న తరాల మధ్య లేడాలకు ముఖ్య కారణం-పిల్లలలో తాదాత్మ్యం సుగా రూపొందక పోవడమే అని చెప్పాడు. ఈ భావన ప్రకారం ప్రతి శిశువు సామాజీకరణ ప్రక్రియలో (Soeialisation Proccss) తన వ్యక్తిత్వాన్ని క్రమ క్రమంగా ఏర్పరుచుకుంటూ ఉంటాడు. ఈ వ్యక్తిత్వం ఏర్పడడానికి బాహ్య వాతావరణ శక్తులు ఎంతో తోడ్పడుతాయి. ఈ దశలోనే పిల్లలు తామున్న సమాజంలో తాము నిర్వహించవలసిన పాత్ర యేమిటో తెలుసుకుంటారు. సాంకేతిక, వైజ్ఞానిక, పరిణామాల ప్రభావంతో నేటి సామాజిక విలువల వ్యవస్థలో ఒక అయోమయ అవస్థ ఏర్పడింది. ఏవి మంచి విలువలో, ఏవి చెడు విలువలో, ఏ సాంఘిక ప్రమాణాలను ఆచరిస్తే సక్రమ మార్గాలలో పోవడానికి అవకాశముంటుందో, వేటిని ఆచరించకుండా ఉంటే తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకుంటామో అనే సందిగ్ధం ఈనాటి పిల్లలలో మరీ ఎక్కువై పోయింది. తత్కారణంగా వీరి తాదాత్మ్యం తల్లిదండ్రులతోనై తేనేమి, తాము నివసిస్తున్న సామాజిక వ్యవస్థతోనై తేనేమి సరిగా ఎర్పడటం లేదు. అందువలననే వారు ముందు తరంపై వారికి సంబంధించిన విలువలు, వైఖరులపై దండెత్తుతున్నారు.

తండ్రితో తాదాత్మ్యం (Father identification)

పసితనంలో మగపిల్లలు తండ్రితో ఎక్కువ తాదాత్మ్యం పొందితే అట్టి పిల్లలు తరుణ దశలో తక్కువ సంఘర్షణ (conflict)

చూపే అవకాశం ఉంది. కేవ్, రాష్ అనే అమెరికా దేశపు పరిశోధకులు ఈ ప్రాక్కల్పనను (Hypothesis) ఆధారం చేసుకొని కొందరు పిల్లలను పరిశీలించారు. తండ్రిని 'మోడల్'గా పెట్టుకొని తండ్రిపట్ల ఎక్కువ రాదాత్మ్యం చూపించిన పిల్లలు వాళ్ళు పెద్దవాళ్ళు అయ్యాక కూడ తిరుగుబాటు ధోరణులను తక్కువ ప్రకటించారని ఈ పరిశోధకులు తేల్చి చెప్పారు. కాబట్టి తరాల మధ్య అంతరం తగ్గించాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కని పద్ధతులలో, సామరస్య మానసిక వాతావరణంలో పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఇంట్లో సామరస్య వాతావరణం ఉన్నప్పుడే పిల్లలు తమ తల్లిదండ్రులను 'మోడల్స్'గా పెట్టుకొని వారిని అనుకరించే అవకాశాలు, వారితో తాదాత్మ్యం పొందే పరిస్థితులు చాలా ఉంటాయి.

ii. అహం భావ వికాసం (Ego Development)

పిల్లలలో ఏ విధంగా అహం వికాసం చెందుతుందో ఆ విధంగానే పెద్దలపట్ల తక్కువ శ్రద్ధా భక్తులను చూపించడం జరుగుతుందని పియాజ్ అనే మేధావి అభిప్రాయపడ్డాడు. అహం వికాసం చెందిన కొద్ది పెరుగుతూన్న పిల్లలలో పెద్దలతో వారి తాదాత్మ్యం తగ్గుతూ వుంటుంది. దీని మూలంగా వారికి, వారి తల్లిదండ్రులకు మధ్య వయో భేదాలే కాకుండా మానసిక తేడాలు ఏర్పడే అవకాశాలున్నాయని ఈయన చెప్పాడు.

8. వయోజన ప్రమాణాలను ప్రోసిద్ధిచ్చటానికి కారణాలు- సమవయస్క సమూహాలతో సహైక్యత

పిల్లలు తరుణ వయస్కులు కాగానే సమవయస్క సమూహాలను ఏర్పరచుకుంటారని రీస్‌మన్, మీడ్ మొదలగు సామాజికశాస్త్రజ్ఞులు తమ పరిశోధన అనుభవాలతో సిద్ధాంతీకరించాడు. ఈవిధంగా

ఈ సమూహాల బలం ధృడమైన పోతుందో ఆ విధంగా ఈ సమూహాల సభ్యుల ధోరణులు తమ తల్లిదండ్రుల పట్ల, సమాజంలోని ఇతర పెద్దల పట్ల మారుతూ ఉంటాయి. పిల్లలుగా ఉన్నప్పుడు వీరు శ్రద్ధాసక్తులను బాగా చూపుతారు. కాని సమ వయస్క సమూహాల ప్రభావంతో ఈ పిల్లలే తరుణ వయస్కులు కాగానే తమ తల్లిదండ్రుల బావాలు, వస్త్రధారణ విధానాలు పాతకాలపు రీతులని భావిస్తారు. ఇదే విధంగా సాంఘిక విలువలు, వయోజన ప్రమాణాలను (Adult Standards) పాతకాలపు పద్ధతుల పట్టికలో చేరుస్తారు. ఈ దృక్పథం పిల్లలలో ఏర్పడినప్పుడు తరాలమధ్య తేడాలు అధికమయ్యే అవకాశాలు చాలా ఉన్నాయి. స్టేన్లీ హాల్, జడ్సన్ట్ అనే మనోవైజ్ఞానిక శాస్త్రజ్ఞులు పిల్లలపై పరిశోధనలు జరిపి, అమెరికా దేశపు పిల్లలు 11 యేళ్ళనుండే స్వాతంత్ర్య ధోరణులను కనబరుస్తారని, వారి విద్యా ఉద్యోగ విషయాలలో తల్లిదండ్రుల సలహాలను అట్టే పాటించరని, వారిని పెద్దగా మోడల్స్‌గా పెట్టుకోరని తేల్చి చెప్పారు.

8. అధికార ధోరణులు గల కుటుంబాలు

తరాల మధ్య భేదాలకు ఇంకో కారణం-తల్లిదండ్రుల అధికార ధోరణులు అని చాలామంది మనోవైజ్ఞానికులు అభిప్రాయపడ్డారు. మానవ సమాజాలలో సాధారణంగా తక్కువవారు, ఎక్కువవారు అన్న భేదాలు ఏర్పడడం జరుగుతుంటుంది. పెద్ద స్థానాలలో ఉన్న వ్యక్తులు చిన్న స్థాయి వ్యక్తులను శాసించడం, వారు అణిగిమణిగి మెలగాలని, వినయవిధేయతలు కలిగి ఉండాలని ఆశించడ మనం సర్వసాధారణంగా గమనిస్తున్న విషయమే. ఈ ధోరణులు కేవలం సమాజంలోనే కాదు-కుటుంబాలలో కూడా చూస్తాం. సమాజంలో, రాజకీయవ్యవస్థలలో ఎన్ని విప్లవసూర్యులు వచ్చినప్పటికి కుటుంబ

పెద్దల వైఖరులలో మార్పు తగినంతగా రాలేదు. కాని అదే యువతీయువకులలో ఎన్నో తీవ్ర మార్పులు వచ్చాయి. ఒక తరం వారిలో ఏ మార్పులు రాకపోవడం, మరొకతరం వ్యక్తులలో అతి తీవ్ర మార్పులు రావడం ఈ రెండు తరాలమధ్య ఏర్పడే భేదాలకు దారులు వేస్తాయి. సుమా చట్నీస్ అనే సామాజిక శాస్త్రజ్ఞురాలు తన పరిశోధనలలో తల్లిదండ్రుల అధికారం వారి పిల్లలపై బాగా తగ్గిపోయిందని, తత్కారణంగా పిల్లలలో విచ్చలవిడి ధోరణులు ఎక్కువైనాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దీనికితోడు పిల్లలను ప్రయోజకులుగా చేసే బాధ్యత విద్యాలయాలపై ఎక్కువ పడింది. ఆ విద్యాలయాల విషయం మనం ఎరిగినదే. అవి ఈరోజుల్లో ముఖ్యంగా మనదేశంలో-పరీక్షార్థులనే ఉత్పత్తి చేస్తున్నాయి గాని ఆశించినంతమేరకు ప్రయోజకాకారకులైన విద్యార్థులను తయారు చేయడం లేదని చెప్పవచ్చు. దీంతో పిల్లలు విచ్చలవిడిగా తిరగడం, పెద్దలంటే భక్తిశ్రద్ధలను చూపించకపోవడం, సాంఘికాధికారం పై తిరుగుబాటు చేయడం మొదలైనవి మనం నిత్యజీవితంలో గమనిస్తున్న విషయాలే. ఇటీవలనే మన కుటుంబాలలో, విద్యాలయ వ్యవస్థలో వచ్చిన ఈ మార్పులు తరాల అంతరానికి కొంతదోహదం చేస్తున్నాయన్న విషయం సుమా చట్నీస్ మన దృష్టికితీసుకొచ్చింది.

9. పిల్లలు తల్లిదండ్రులమధ్య విద్యావిషయకంగా తేడాలు

అభివృద్ధి చెందుతూన్న దేశాలలో జనం తమ పిల్లలను పెద్ద ఎత్తున స్కూళ్ళకు పంపడం ఇప్పుడిప్పుడే జరుగుతోంది. తమ తల్లిదండ్రుల కంటే పిల్లలు అధికంగా చదువుకొని వాళ్ళను ఏమీ తెలియని వారిగా, తమకంటే తెలివి తక్కువ వారిగా పరిగణిస్తారన్న విషయం సుమా చట్నీస్ సర్వే ద్వారా వెల్లడయింది. ఎప్పుడైతే పిల్లల మనస్సులలో తల్లిదండ్రులు తక్కువ చదువుకున్న వారన్న అభిప్రాయం ఏర్పడుతుందో, వారిని న్యూనత దృష్టితో చూసే అవ

…శం ఏర్పడక తప్పదు, తరాలమధ్య భేదాలకు ఇది కూడా ఒక కారణమే.

10. సాంఘిక మార్పులు

ముందెన్నడూ లేనంత సాంఘిక పరిణామం 20 వ శతాబ్దపు ఉత్తరార్థంలో జరిగిందన్న విషయం చాలామంది ఒప్పుకుంటారు. మార్పు రావలసిన అవసరం అందరూ ఒప్పుకున్నప్పటికీ 'సాంతత్యం' (Continuity) కొంతవరకైనా ఉండవలెనని అభిప్రాయపడే సాంఘిక శాస్త్రజ్ఞులు చాలామంది ఉన్నారు. పరిణామం ప్రగతి మార్గాన్ని చూపిస్తుంది. సాంతత్యం సమూహం పటిష్టతను, సామాజీకరణ (Socialization) పద్ధతులలో నిలకడను ద్యోతకం చేస్తుంది. కాబట్టి ఈ రెండు అవసరమే. కాని గత 4 దశాబ్దాల నుండీ ఎవ్వరూ ఊహించని మార్పులు సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో వచ్చాయి. తత్ఫలితంగా సమాజం కూడ తీవ్ర మార్పులకు గురి అయింది. మనం నివసిస్తున్నది విజ్ఞాన విజృంభణయుగంలో. క్రమపద్ధతిలో జరుగవలసిన మార్పు గంతులేస్తూ పరుగెత్తుకున్న పద్ధతులలో జరగడంతో తరాల మధ్య భేదాలు బాగా ఎక్కువై పోయాయి. మప్పుస్కాన్ అనే సామాజిక మనోవైజ్ఞాని దీని కంతటికి కారణం విజృంభించిన విజ్ఞాన శాస్త్రమే అన్నాడు. కొత్త తరం యువకులలో ఈ తీవ్రసాంస్కృతిక మార్పులు పాత తరంవారు ప్రేమించి సృష్టించుకొన్న విలువల వ్యవస్థను, సంఘ ప్రమాణాలను, నడవడి పద్ధతులను లెక్కచేయకుండా చేశాయి. డేవిస్ అనే సామాజిక శాస్త్రజ్ఞుడు తల్లిదండ్రులకూ పిల్లలకూ మధ్య ఏర్పడ్డ అగాధాన్నిగూర్చి వ్యాఖ్యానిస్తూ, తీవ్ర సాంఘిక మార్పులు జరిగేటప్పుడు ఈ అగాధం మరీ పెద్దదౌతుందని అభిప్రాయపడ్డాడు. సాంఘిక మార్పులు రెండు తరాల సంస్కృతుల మధ్య ఏర్పడే భేదాలకు దారితీస్తాయని ఈయన

భావన. తరాల మధ్య భేదాలకు సాంఘిక మార్పులకంటే సాంస్కృ-తిక భేదాలు అధికంగా దోహదం చేస్తాయన్న విషయం ఈయన గమనించాడు.

11. సెక్సు నిబంధనలు-తరాల అంతరం

తల్లిదండ్రులకూ పిల్లలకూ మధ్య ఏర్పడే ఘర్షణలకు పిల్లలపై పకడ్బందీగా అమలుపరచే సెక్సు నిబంధనలే కారణమని ఫ్రాంక్, లారన్స్ మొదలగువారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలలో ఈ సెక్సు నిబంధనలు ఎక్కువ. కళాశాల విద్యాస్థాయికి వచ్చిన పిల్లలలో ఆడ, మగ మధ్య ఎక్కువగా కలిసి తిరిగే అవకాశాలు బాగా ఏర్పడుతాయి. దీనికితోడు శారీరకంగా తరుణ వయస్సులలో కామవాంఛలు ఉత్పన్నమవుతాయి. కాని తమ తల్లిదండ్రులు, కళాశాలాధికారులు పెట్టిన నిషేధాలు సహజంగా ఏర్పడ్డ వాంఛలను అణగద్రొక్కడానికి ప్రయత్నం చేస్తాయి. భౌతిక వాంఛలకూ సాంఘిక నిషేధాలకూ మధ్య జరిగే ఈ సంఘర్షణ తరాల మధ్య ప్రతిఘటనలకు దారితీస్తాయని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు.

12. సంఘర్షణలను పరిష్కరించే వ్యవస్థలు లేకపోవడం

పూర్వ కాలంలో సామాజిక వ్యవస్థ ఒక ఆదిశక్తిలా పని చేసింది. సుఖమైన మార్గాలలో వ్యక్తులు జీవించడం, సమాజ పరిణామాలు అంత తీవ్రంగా లేకపోవడంవల్ల యువతరం, వయోజనతరం మధ్య సంఘర్షణలు అంతగా లేకుండేవి. కాని ఇప్పుడు పరిస్థితులు మారాయి. సమాజ వ్యవస్థ క్లిష్టతరమైపోయింది. ఈ రోజు వచ్చిన మార్పు రేపటిదాక ఉంటుందన్న నమ్మకం లేదు. అనుక్షణం సంభవించే ఈ మార్పులకు దోహదం ఇచ్చే విధంగా సంఘ నిర్మాణం జరుగవలసిన అవసరం ఏర్పడింది. వ్యక్తుల మధ్యన తరాల మధ్యన

పర్చటే ఈ సంఘర్షణలను పరిష్కరించడానిక శాస్త్రీయ పద్ధతులన్నై కొన్ని సంస్థలు ఎర్పడాలి. ఈ సంస్థలు కొంతవరకు కారణాలను అన్వేషించి వాటికి సరియైన పరిష్కార మార్గాలను సూచిస్తాయి.

ఉన్నత విద్య-తరాలఅంతరం

ఈనాటి విద్యావిధానం కెన్ అనే మేధావి విశ్వసించినట్లుగా విద్యార్థుల వృద్ధిని ఆకట్టుకో లేకుండాపోయింది. దీనికి కారణం ఈ డిగ్రీలు, సర్టిఫికేట్లు చివరికి బోధనా పద్ధతులు తమనిత్య జీవితావసరాలతో అన్వయం కావడంలేదన్న అభిప్రాయం చాలా మంది విద్యార్థులలో మనం గమనిస్తున్నవిషయమే. ఫార్సన్ వ్యక్తిఈవిద్యా విధానాన్ని పూర్తిగా మార్చాలని, దాన్ని విద్యార్థుల నిత్యజీవితానికి ఉపయోగపడే విధంగా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాడు. మన దేశంలో కూడ విద్యార్థులు ఏ ఉద్యమాలు లేవదీసినా మొట్టమొదట దండెత్తేవి పరీక్షా పద్ధతులపైన, విద్యా విధానంపైన. రాజస్థాన్‌లో జైపూర్, జోద్‌పూర్ విశ్వవిద్యాలయాల్లో 1970-71 మధ్యత జరిగిన విద్యార్థి ప్రదర్శనలలో చాలావరకు ప్రస్తుతం అమలులో ఉన్న విద్యా విధానమూ, జ్ఞాపక శక్తికి ప్రాధాన్యం యిచ్చే పరీక్షా పద్ధతులూ ముఖ్య విషయాలుగా సూచింపబడ్డాయి.

విద్యార్థి లోకంలో చెలరేగిన దుమారానికి వయోజనుల యువకుల మధ్య రోజు రోజుకి పెరిగిపోతున్న ఎడాబు ముఖ్య కారణమైనప్పటికీ మన దేశంలో విద్యార్థులకు సంబంధించినంతవరకు ఇంకా ఎన్నో కారణాలు ఉన్నాయనిపిస్తుంది. అందులో ముఖ్యంగా పేర్కొనవలసినవి-రాజకీయ పార్టీలు స్వప్రయోజనార్థం విద్యా సంస్థలలో కలుగజేసుకొంటున్న జోక్యమూ, రోజు రోజుకూ క్షీణించిపోతున్న మన ఆర్థిక వ్యవస్థ, అధికారులలోనూ రాజకీయ నాయకులలోనూ మితిమీరిపోతున్న లంచగొండితనమూ, బంధుప్రీతి, పెన

గుతూన్న జనాభా, దిగజారిపోతూన్న విద్యా ప్రమాణాలు మొదలైనవి.

భారతదేశపు విద్యార్థులకు, పాశ్చాత్య దేశాల విద్యార్థులకు మధ్య వారి సమస్యల దృష్టితో ఆలోచిస్తే ఒక తేడా కొట్టవచ్చినట్లుగా అగుపడుతుంది. పాశ్చాత్య విద్యార్థులను ఇప్పుడు బాధించే సమస్యలు-ఉదాసీనత, పరాయితనము (Alienation) సమాజంతో సంబంధం లేకుండా ప్రవర్తించే విధానమూ మొదలైనవిగా పేర్కొనబడతాయి. మన విద్యార్థులలో పరాయితనము, ఉదాసీనత కొంతమేరకు ఉన్నప్పటికీ, ప్రతి విషయంలో జోక్యం కలుగజేసుకొనే దృక్పథం (Nosey Attitude), చిన్న చిన్న విషయాలపై పెద్దయెత్తున ఉద్యమాలు లేవదీసే విధానమూ బాగా ఉన్నట్లు ఎన్నో పరిశోధనల ద్వారా తెలుస్తోంది. అమెరికాలోని 'మిన్నిసోటా' విశ్వవిద్యాలయంలో రాస్, సాలిపవర్ చేసిన ఒక అధ్యయనములో అమెరికా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై ఉద్యమాలు ఎక్కువగా లేవదీశారని, భారతీయ విద్యార్థులు అలాగ కాకుండా చిన్న చిన్న సమస్యలపై (Town and Gown Problems) తలలు బాదుకుంటారని చెప్పడం జరిగింది.

పాశ్చాత్య దేశాలలో ముఖ్యంగా అమెరికాలోని విద్యా సంస్థలలో ఈ రోజు వారు ఎదుర్కొంటున్న సమస్య విద్యార్థులలో బాగా వ్యాపించిన ఉదాసీనత, పరాయితనము. ఈ కారణంవల్ల విద్యార్థులు చాలావరకు 'డ్రగ్గుల'కు అలవాటైపోవడం, హిప్పీ దుస్తులు వేసుకొని రోడ్లవెంట తిరగడం, ఈ మధ్యనే 'స్ట్రీకింగ్' (నగ్నంగా పరుగెత్తడం)లాంటి వెర్రివేషాలు వేయడం మొదలైనవి చేస్తున్నారు. విద్యార్థులలో వ్యాపించిన పరాయితనం గురించి వ్యాఖ్యానిస్తూ కెనిస్టన్ మహాశయుడు 'ఇదంతా బాగా ధనవంతుల

పిల్లల్లో ప్రబలిపోతున్న డబ్బుపై సంబంధించిన రుగ్మత' అన్నాడు. చిరిగిన చొక్కాలు వేసుకొని క్లాసుల్లోకి రావడం, కార్మికులలాగా బ్లూజీన్స్ ధరించి కళాశాల ప్రాంగణంలో తిరగడం, తల్లిదండ్రులతో దూరమై మామూలల్లో నివాసాలేర్పరుచుకోవడం, రాక్ ఫెస్టివల్స్‌లో పాటలు పాడుతూ నామోద్రేకాలను ప్రదర్శిస్తూ విచ్చలవిడిగా తిరగడం మొదలైనవి చేస్తుంటారు. వారికి సంఘంతో పనిలేదు. సంఘం కూడ వారిని గురించి ఆట్టే ఆలోచించదు. ఈ జాడ్యం గత రెండు దశాబ్దాల నుండి విభిన్న రూపాలలో ఏదో ఒక మోతాదులో విద్యార్థులలో వ్యక్తమౌతూ వచ్చిందే. ఇది ఒక రకాల నామకరణాలతో చెలామణి అయింది. Stuffing Telephone Booths, ప్యాంటిరేడ్స్ (అమ్మాయిల అండర్ వేర్లను ఎత్తుక పోవడం), ఇంటర్ విసిటేషన్ (అమ్మాయిల హాస్టళ్ళకు అబ్బాయిలు, అబ్బాయిల హాస్టళ్ళకు అమ్మాయిలు ఒకరి నిబంధన లేకుండా రావడమూ పోవడమూ) స్ట్రిక్కింగు (నగ్నంగా పరుగెత్తడం) మొదలైనవి విద్యార్థులలో వ్యాపించిన పరాయితనము, నవీనాలకు రూపాంతరాలే అని సాంఘిక శాస్త్రజ్ఞులు విడమర్చి చెప్పారు.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ మొదలైన మహా నగరాలలో తప్ప భారతీయ విద్యార్థులు హిప్పీ ఉద్యమానికి గాని, డ్రగ్ కల్చర్‌కు గాని ఆట్టే లోబడలేదు. ఇది కూడ పరాయితనం భావనతో కాకుండ పాశ్చాత్య విద్యార్థులను అనుకరణ చేస్తున్నారేమో అనిపిస్తుంది. మన విద్యార్థులలో ఉద్యమాలపట్ల చురుకుదనంతో (Activism) బాగా ప్రకటితమైంది. ఏదో ఒక రాజకీయ పార్టీ అనుబంధం కావడం, కళాశాల ఎన్నికలలో పోటీ చేయడమూ, డిగ్రీలపై మోజుతో అధ్యాపకులను బెదరించో, పరీక్ష హాలులో కాపీకొట్టగా పాస్ అవడానికి ప్రయత్నం చేయడం మొదలైన విషయాలలో వీరు ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు.

మన విద్యార్థుల సమస్యల గురించి ఎన్నో పరిశోధనలు జరిగాయి. అన్నిటిని చేర్చడం కష్టతరమైన పని. ముఖ్యమైన పరిశోధనల ఫలితాలను క్లుప్తంగా ఉదాహరించడం సముచితం.

భారతీయ విద్యార్థుల సమస్యలు-కొన్ని పరిశోధనలు

విద్యార్థుల సమస్యలపై ఎందరో విద్యావేత్తలు (జాకిర్ హుసేన్, శ్రీమతి, హుమాయూన్ కబీర్, వి. కె. ఆర్. వి. రావు మొదలైనవారు) వ్యాఖ్యానించినప్పటికీ క్రమబద్ధంగా వైజ్ఞానిక పరంగా జరిగిన పరిశోధనలు చాలా తక్కువ. అందులో ముఖ్యంగా చేర్చదగినవి చాలావరకు పాశ్చాత్యులు చేసిన అధ్యయనాలే. మార్గరెట్ కార్మాక్, ఫిలిప్ జి. ఆల్ట్‌బాష్ ఎడ్వర్డ్ హిల్స్, జోసప్ డిబోనా, రాబర్ట్ పిషా, ఎన్. వై. రెడ్డి, అమల్ కుమార్ సింగ్, కె. కె. జమూవా మొదలైనవారు విద్యార్థుల సమస్యలను విభిన్న కోణాలలో పరిశీలించారు.

మార్గరెట్ కార్మాక్ దేశ వ్యాప్తంగా కొన్ని కళాశాలలను సందర్శించి 404 మంది విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలగురించి పరిశోధన చేసింది. ఈ విద్యాలయాలల్లో ముఖ్యంగా చేర్చదగినవి-అన్నామలై విశ్వవిద్యాలయం, శాంతి నికేతన్‌లోని విశ్వభారతి విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వవిద్యాలయ మిరండా హౌజ్ కళాశాల, ఉస్మానియా వైద్యకళాశాల, ఉస్మానియా మహిళా కళాశాల, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం, బరోడా ఎం. ఎస్. యూనివర్సిటి మొదలైనవి. ఈమె తన పరిశోధనను వ్యక్తిగతంగా సామూహికంగా ప్రశ్నావళుల సహాయంతో ముఖాముఖి ఇంటర్వ్యూ పద్ధతులతో కొనసాగించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం గురించి చెబుతూ ఇలా వ్రాసింది. "Partition, the police action and the formation of Andhra Pradesh brought

radical Power and Prestige changes." దేశం మొత్తంలో ఆమె సందర్శించిన విద్యాలయాలను గురించి రాస్తూ ఇలా అంది. "Generalizing about types of institutions, we conclude the largest are the more impersonal and, in human terms, less satisfying The smaller institutions, especially the residential type, have higher morale and loyalty. Those that select students with the highest academic ability reflect the highest morale." ఒక్క ముక్కలో చెప్పాలంటే భారీయెత్తున వ్యవహారం సాగిస్తున్న విద్యాలయాలు బాగా సమస్యలలో కూరుకుపోయాయని, విద్యార్థులను బాగా పరీక్షించి ప్రవేశం చేసుకొనే చిన్న కళాశాలలు కొంత మెరుగని ఆమె అభిప్రాయపడింది. ఉన్నత విద్యలలో నిరాకరించదగిన అంశాలపై విద్యార్థుల జవాబులు ఇలా ఉన్నాయి. "47 ' విద్యార్థులకు బహిర్ పరీక్షా విధానం (External examination system) నచ్చలేదు. ఈ సమస్య వారు నమోదు చేసిన 9 సమస్యలలో ప్రథమ శ్రేణిని ఆక్రమించింది. వారిని బాధించిన మరో ముఖ్యమైన సమస్య-వారు ఎన్నుకోవలసిన కోర్సుల విషయంలో వారికి తగిన స్వేచ్ఛ లేకపోవడం; 32% విద్యార్థులు ఇది వాళ్ళకు గడ్డు సమస్య అని సూచించారు. 11% విద్యార్థులు ఉన్నత విద్యను ఆంగ్లంలో నేర్పడం తమకు కష్టంగా ఉందని చెప్పారు. ఈ పరిశోధన 1961 సంవత్సరంలో జరిగింది. కావున ఇలా అన్నవారి సంఖ్య 11% వరకే పరిమితమైంది. ఈ 14 యేళ్ళలో ఎన్నో విద్యాలయాలు మాతృ భాషలలో ఉన్నత విద్యను బోధిస్తున్నాయి కాబట్టి దీన్ని గురించి బాగా బాధపడే విద్యార్థుల సంఖ్య తగ్గవచ్చు.

విద్యార్థులలో క్రమశిక్షణ రాహిత్యానికి కారణాలను గురించి చర్చిస్తూ మార్గరేట్ కార్మాక్ భారతీయ విద్యాలయాల్లో

ఉపన్యాస ధోరణులతో కూడుకొన్న చదువుచెప్పే పద్ధతి, సంవత్స రాంతం జరిగే పరీక్షలూ ముఖ్యకారణాలుగా పేరొక్కన్నది. విద్యా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం పైననూ లేక కేంద్ర ప్రభుత్వంపైననూ గ్రాంట్ల గురించి ఆధారపడటమూ, ఈ ప్రభుత్వాలు తమ కిష్టమున్న వ్యక్తులను విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులుగా ఉప కులపతులుగా నియమించడం, తమకు ఆడుగులకు మడుగులొత్తే పద్ధతులలో నడిచే విశ్వవిద్యాలయాలకు గ్రాంట్లు యివ్వడమూ, లేని పక్షంలో విసి గించడమూ మొదలగు చర్యలతో విద్యాలయాలకు స్వయం నిర్ణ యాధికారాలను క్రియాత్మక, రచనాత్మక పద్ధతులలో రూపొం దించవలసిన విద్యావిధానాలకు సరియైన మద్దతు ప్రభుత్వం నుంచి లభించక పోవడమూ మొదలగు కారణాలు విద్యాప్రమాణాలను దెబ్బతీశాయి. పరోక్షంగా ప్రభుత్వాలు కూడ కొంతవరకు విద్యా ర్థుల క్రమశిక్షణా రాహిత్యానికి దోహదం చేస్తున్నాయన్న అభి ప్రాయం ఈమె వ్యక్తం చేసింది.

ఫిలిప్ జి. ఆల్ట్‌బాఖ్ ఏస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో ఇండి యన్ స్టడీస్ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్నాడు. ఈయన ఎన్నోసార్లు భారతదేశం సందర్శించి విద్యార్థి సమస్యల గురించి పరిశోధనలు చేశాడు. భారతీయ విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి కారణాలు చెబుతూ ఒక విషయంలో వీరికీ, పాశ్చాత్య దేశ విద్యార్థులకూ తేడా ఉందని అభిప్రాయపడ్డాడు. భారతీయ విద్యార్థులు హింసాకాండకు త్వరగా పూనుకొంటారని ప్రతి చిన్న విషయానికి ఉద్రిక్తులై పోతారని ఈయన చెప్పాడు. 1964 వ సంవ త్సరంలో జరిగిన మొత్తం 280 విద్యార్థి సమ్మెలను విశ్లేషించి చందులో 100 సమ్మెలు పరీక్షలకు, విద్యాలయాల యాజమాన్య దుష్పితికి సంబంధించినవని తెల్చి చెప్పాడు. వీటిలో 60 సమ్మెలు పోలీసులకూ ప్రభుత్వాధికారులకూ సంబంధించినవి. ఈ సమ్మెలలో

పార్టీల ప్రేరణ గురించి విశ్లేషించినపుడు 30 పర్యాయాలు కమ్యూ నిష్టుపార్టీ ప్రమేయం, రెండుసార్లు జనసంఘ్ జోక్యం, 17 సార్లు మిగతా పార్టీలన్నీ కలసి ప్రేరేపించాయని తేలింది. ప్రతిపట్టా విద్యతో సంబంధంలేని కారణాలు ఇట్టి సమ్మెలలో ఎలా పెరుగుతూ వచ్చాయన్న విషయాన్ని ఆల్ట్‌బాష్ చక్కగా విశదీకరించాడు. విద్యకు సంబంధించని విషయాలపై 1964 లో 3% సమ్మెలు జరిగినట్లయితే, ఈ సమ్మెలు 1965 లో 5% వరకు, మరుసటి సంవత్సరంలో 17.4% వరకు పెరిగాయి. 1966 లో జరిగిన 2206 విద్యార్థి ప్రదర్శనలలో 480 ప్రదర్శనలు హింసాత్మకమైనవే. ఇంతకు రెండేళ్ళ క్రితం 700 ప్రదర్శనలు మాత్రమే జరిగాయి. అందులో 113 మాత్రం హింసాత్మకమైనవి. ఆల్ట్‌బాష్ ఈ విధంగా రెండుమూడేళ్ళ కాలపరిమితిలో జరిగిన విద్యార్థి ప్రదర్శనలు లేక ఉద్యమాలు క్రమబద్ధంగా విశ్లేషించి రోజురోజుకు హింసాత్మక చర్యలకు విద్యార్థులు దిగుతున్నారన్న సత్యాన్ని నిరూపించాడు. కేంద్ర ప్రభుత్వం ప్రచురించిన ఒక రిపోర్టులో విద్యార్థుల ఉపన్యాసాలు క్రమశిక్షణ రాహిత్య చర్యలూ ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మిగతా రాష్ట్రాలన్నిటికంటే ఎక్కువ అని పేర్కొనబడింది. ఈ రిపోర్టు 1966 వరకు ఉద్యమాలను మాత్రమే సర్వేచేసింది.

విద్యార్థి సమ్మెలు ఎలాంటి విద్యా సంస్థలలో అధికం అన్న ప్రశ్నను ఆల్ట్‌బాష్ సర్వే చేశాడు. ప్రైవేట్ సంస్థలు నడిపే ఆర్ట్సు కళాశాలల్లో, వృత్తి కళాశాలలో (Law మొదలైనవి) ఇవి అధికమని తేలింది. ద్వితీయ స్థానం పట్టణాలలో ప్రభుత్వం నిర్వహించే ఆర్ట్సు కళాశాలలకు చెందింది.

తాను చేసిన పరిశోధన ఆధారంగా తనకు లభించిన అన్యుల రిపోర్టుల మూలంగా ఫిలిప్ జి. ఆల్టుబాష్ ఈ క్రిందను దాహరించిన

నాలుగు కారణాలను విద్యార్థుల అలజడులకు ముఖ్యాంశాలుగా పేర్కొన్నాడు. (1) సరియైన చదివే వాతావరణం మన విద్యా సంస్థలకో లేకపోవడమూ (2) పెద్దలను, విద్యాధికారులను, తల్లి దండ్రులను గౌరవించలేకపోవడమూ (3) పార్టీ ఆదర్శాలపై ఎక్కడ నిస్పృహ (idealogical frustration) (4) రాజకీయ పార్టీల బోకర్యం.

"Indian students are rather Sadhus than Philistines but, without a cause". అని అన్నాడు ప్రముఖ అమెరికా దేశపు సామాజిక శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ హెల్స్. ఈ వ్యాఖ్యానం ఎలాంటాలు లేకుండ తరచుగా ఉద్యమాలు లేవదీసే మన విద్యార్థుల చూలావరకు వర్తిస్తుందేమో అనిపిస్తుంది. మారుతున్న భారతీయ సామాజిక వ్యవస్థ గురించి ప్రాస్తూ ఈ సమాజం ఇంకా పూర్తి ఆధునికీకరణ ప్రభావంలోకి రాలేదని, అందువలనే సామాన్య గృహస్థు జీవితం చాలా కష్టాలతో కూడుకొని ఉన్నదని, కాబట్టి విద్యార్థులు కట్టి జీవన మూసలోకి ప్రవేశించడానికి ముందూ వెనుకా చూడుతారని, వారికి సాధ్యమైనంతవరకు కళాశాల జీవితాన్నే గడపాలనే కోరికలుంటాయని అభిప్రాయపడ్డాడు, 1907-1917 మధ్య కాలంలో బ్రిటిష్ పరిపాలనలో విప్లవాత్మక చర్యల క్రింద 198 మంది వ్యక్తులు అరెస్టు చేయబడితే అందులో 68 మంది మేరకు విద్యార్థులే. అప్పటికి విద్యార్థులు అదే పనిగా ప్రవర్తిస్తున్నారంటే పిరవని వ్యాఖ్యానిస్తున్నట్లు! ఒక లక్ష్యసాధనకోసం త్యాగాలు చేస్తున్నట్లు? అర్థం కాకుండా ఉందని తీసిన వాపోయాడు. అందుకొరకే ఈనాటి మన విద్యార్థులను 'Sadhus without a cause' అని వర్ణించాడు.

జోసఫ్ డిబోనా (డ్యూక్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్) అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థులను గురించి

రాస్తూ, పీఠిలో నిరాశా నిస్పృహలు ప్రబలిపోవడానికి కారణాలు-- విద్యార్థికాపులపై, అధ్యాపకవర్గంపై నమ్మకం సడలిపోవడమే. వీరు న్యాయం చేకూరుస్తారన్న నమ్మకం విద్యార్థులలో లేదు. 1955వ సంవత్సరంలో తివేల మంది విద్యార్థులు వైస్‌ఛాన్సలర్‌ను కొన్ని గంటలవరకు ఘెరావ్ చేశారు. దీనికంతటికి కారణం క్రమశిక్షణ కారణాలపై బహిష్కరింపబడిన ఒక విద్యార్థికి పునఃప్రవేశ లభ్యతను కలిగించడం. చివరికి ఈ విద్యార్థులు బలప్రయోగంతో తమ కోర్కెలను నెరవేర్చుకోగలిగారు. భారతీయ విశ్వవిద్యాలయాల గురించి రాస్తూ వీటి ప్రభావం విద్యార్థులపైకంటే విద్యార్థుల ప్రభావమే వీటిపై ఎక్కువైందని రాశాడు. పల్లెప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పట్టణ నాగరికతను నేర్చుకోవడం అటుంచి, పట్టణపు విద్యార్థులు పల్లెటూరి విద్యార్థులా అన్న భావాన్ని కలిగించేట్టుగా ప్రవర్తిస్తున్నారని ఈయన అభిప్రాయ పడ్డాడు.

విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో 'ఇండియన్ స్టడీస్' ప్రోగ్రాంకు సంబంధించిన ఒక విద్యార్థి రాబర్టుషిషా. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 'ఎక్చేంజి' కార్యక్రమంపై 1966-67 సంవత్సరంలో వచ్చాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తన స్వతంత్ర ప్రతిపత్తికోసం రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడుతున్న రోజులవి. బాగా పేరు ప్రఖ్యాతులుగాంచిన అప్పటి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ డి. ఎస్. రెడ్డిగారికీ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికీ యూనివర్సిటీ బిల్లుపై అప్పుడు హైకోర్టులో కేసు నడుస్తున్నది. అధ్యాపకవర్గం, విద్యార్థులూ, కార్యాలయ సిబ్బంది వైస్‌ఛాన్సలర్ పదవీ నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని నెలలు ఉద్యమం నడిపారు. ఈ సమయంలో రాబర్టుషిషా విద్యార్థి నాయకుల వైఖరులను, వారి మనస్తత్వాన్ని, వారిలో

ఆశానిరాశలను బాగా అధ్యయనం చేశాడు. మొత్తం 9 మంది నాయకులను సుదీర్ఘంగా ఇంటర్వ్యూ చేసి, ఈ క్రింది విషయాలను వెల్లడించాడు.

(1) 6గురు విద్యార్థి నాయకులు తమ చదువులు పూర్తయ్యాక రాజకీయాలనే వృత్తిగా చేపడతామని చెప్పారు.

(2) ఇంటర్వ్యూ చేయబడ్డ 9 మంది నాయకులలో ఒక్కరు తప్ప మిగతావారంతా కమ్యూనిస్టు సిద్ధాంతాలు వ్యతిరేకులు. ఇందులో కనీసం 5 గురు ఖచ్చితంగా కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలను నమ్మనివారని చెప్పాడు. ఒకరు మాత్రం ఏ రాజకీయ సిద్ధాంతాలపై తమకు ఆసక్తి లేదని చెప్పారు.

(3) విద్యార్థి నాయకులుగా వేరు ప్రత్యామ్నాయాలు తెచ్చుకోవాలన్న మార్గాలు ఏమిటన్న ప్రశ్నకు చాలామంది నాయకులు రెండు విషయాలు వెల్లడించారు:

(a) వక్తృత్వ పోటీలలో పాల్గొనడమూ (b) కారణాలున్నా లేకపోయినా ఉద్యమాలు లేవదీయడమూ.

(4) ఇంటర్వ్యూ చేయబడ్డ ప్రతి విద్యార్థి నాయకుడు ఏకగ్రీవంగా ఒప్పుకొన్నది ఒకే ఒక నిర్ణయం. అది ఏమంటే శాంతియుతంగా నడిపిన ఉద్యమాలతో ఏమి సాధించలేమని, అధికారులతో దెబ్బలాటకు దిగనిచో తమ కోరికలు నెరవేరవని ఖచ్చితంగా చెప్పారు.

(5) విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యానికి కారణం: విద్యావిధానం సరిగా లేకపోవడమే. చదువులో నిమగ్నం కాకపోవడంవల్ల పరులను వేధించుకొనే భావనలతో అలజడిని లేవదీయ

డమూ, విద్యార్థుల మధ్య అధ్యాపకుల మధ్య స్నేహ సంబంధాలు లేకపోవడం మొదలైనవి కూడ కారణాలుగా పేర్కొనబడినవి.

ఎన్. వై. రెడ్డి (ఈ పుస్తక రచయిత) 1963వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుతున్న 600 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులపై వారి సమస్యల గురించి సర్వేచేసి ఈ క్రింది అంశాలను పేర్కొన్నారు.

(1) అనుకొన్నంత బాగా చదువలేకపోవడం

(2) ప్రస్తుతం అమలులో ఉన్న విద్యా విధానం లోప భూయిష్టంగా ఉందని

(3) వాస్తవిక జీవితంలో తాము అభ్యసించే విద్య ఎందుకు కొరగానిదని భావించడం

(4) డిగ్రీలు సంపాదించాక ఏంచేయాలి? ఎలా బ్రతకాలి? అన్నది తోచక—

(5) సహాధ్యాయినిలతో ఎలా మసలుకోవాలో తెలియకపోవడం మొదలైనది.

ఎన్. వై. రెడ్డి, పార్క్, సౌలిపావక్ 'మిన్నిసోటా' విశ్వవిద్యాలయంలో భారతీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు, అధికారులు ఎంతవరకు బాధ్యులు అన్న విషయంపై చేసిన సర్వేలో తేలిన అంశాలను క్లుప్తంగా ఇలా పేర్కొనవచ్చు.

(1) విద్యార్థులు కోర్కె-ల పత్రాన్ని విద్యాధికారులకు సమర్పించుకోవడం-విద్యాధికారులు త్రోసివుచ్చడం. లేక చూద్దాం చేద్దాం పద్ధతిలో వారిని తలాయించడం-విద్యార్థులు తృప్తిపడక ఆందోళనలు చేయడం-విద్యాధికారులు పోలీసులకు కాంపస్‌లో ఉంచడం-విద్యార్థుల హింసాకాండ-పోలీసుల లాఠీచార్జి-రాజకీయ

నాయకుల అడుపాదడపా జోక్యం-అధికారులు కాలేజీలను మూసివేయడం-ఇదీ వరస.

2) 1971వ సంవత్సరంలో భారతీయ విశ్వవిద్యాలయాల్లో జరిగిన విద్యార్థుల ఆందోళనలలో 75-86 కేవలం విద్యాధికారుల ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోకపోవడమే కారణం. 10.1% అధికాసుల అణచివేసే ధోరణులవలన.

(3) పై నుదహరించిన సంవత్సరంలో జరిగిన ఆందోళనలు ఏ విషయంపై జరిగాయన్న ప్రశ్నకు జవాబుగా ఆరు రకాలున్నాయని చెప్పవచ్చు.

(a) విద్యావిధానం-పరీక్షలు (b) బోధనా పద్ధతి. (c) బస్సు సౌకర్యాలు (d) పోలీసుబు (e) కాంపస్ సమస్యలు (హాస్టళ్ళ వ్యవహారాలు, కళాశాలలో విద్యా సౌకర్యాలు లేకపోవడం మొదలైనవి) (f) ఇతరములు విదేశీ ప్రభుత్వాలపు వ్యతిరేకంగా ప్రదర్శనలు-సినిమా, హోటళ్ళవారితో కొట్లాటలు మొదలైనవి.

మొత్తంపై ఈ పరిశోధనలవల్ల తేలిందేమిటంటే పాశ్చాత్య దేశాలలోని విద్యాధికారులవలె కాకుండా మన దేశపు విద్యాధికారులు నిర్ణయాలు సరిగా 'టైం'మీద తీసుకోరని, ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వ ఆమోదంకోసం ఎదురుచూస్తారని-న్యాయబద్ధమైన కోరికలేవో, ఆమోద యోగ్యం కోరికలేమిటో తెలియని పరిస్థితిలో వీరున్నారని తేలింది. విద్యార్థులు సబబుగా శాంతియుతంగా తమ కోరికలను అడిగినప్పుడు వాటిని పెడచెవిని పెట్టడం-వారే ఆందోళనలకు, హింసాత్మక చర్యలకు పాల్పడ్డప్పుడు ఆకాశం ఏరిగి నెత్తిపిచ్చపడ్డట్టు అస్తవ్యస్త నిర్ణయాలు తీసుకోవడం, కొన్ని కొన్ని సందర్భాలలో చేతులు కాలాక ఆకులు పట్టుకొనే పద్ధతిలో విద్యాధికారులు, ప్రభుత్వంవారు ప్రవర్తిస్తున్నారేమో అనిపిస్తోంది.

రాంచీ విశ్వవిద్యాలయ మనోవిజ్ఞాన శాఖాధిపతియైన అమల్ కిషూర్ సింగ్ విద్యార్థుల రాజకీయ, సాంఘిక, మానసిక, మత సంబంధమైన విషయాలపై ఒక చిన్న సర్వే జరిపాడు. విద్యార్థులను నైతులను చాలా విషయాలపై వారి మధ్యనున్న దృక్పథ భేదాలను, వైఖరుల తేడాలను పోల్చాడు సర్వే ఫలితాలు ఈ క్రింది విధంగా సంక్షిప్తపర-చబడినవి.

(1) కేవ్ంనైతులు మత సంబంధ పురుషులను పూజ్యభావముతో చూస్తే, 10 విద్యార్థులు మాత్రమే ఆ విధంగా చూస్తారు. కాని 88%విద్యార్థులరు పరిశ్రమల యజమానులంటే యిష్టం. అదే నైతులరు 67 మాత్రమే యిష్టం

(2) జీవితంలో విజయం సాధించాలంటే ఏది ప్రధానమన్న ప్రశ్నకు 25ంనైతులు అదృష్టానికి ప్రాధాన్యమిస్తే, 9ం విద్యార్థులు మాత్రమే దీనిని విశ్వసిస్తారు. 57 విద్యార్థులు జీవిత సౌఖ్యానికి, స్వయంకృషికి, కష్టంతో కూడుకొన్న పనికి ప్రాధాన్యమిస్తే, 36% నైతులు మాత్రమే దీనికి ప్రాధాన్యమిస్తారు. దీనివలన విద్యార్థులు స్వయం ప్రతిపత్తిపై ఆధారపడి ఉన్నారని చెప్పవచ్చు.

పాట్నా విశ్వవిద్యాలయంలోని మనోవిజ్ఞానశాఖకు చెందిన డా॥ కె. కె. జమూవార్ విద్యార్థులలోని చదివే అలవాట్లను గురించి పరిశోధన చేశాడు. ఈయన బీహారు రాష్ట్రానికి చెందిన 300 మంది విద్యార్థులపైన ఈ పరిశోధనచేసి ఈ క్రింది ఫలితాలను పేర్కొన్నాడు.

1) విద్యార్థులలో బాగా చదివే అలవాటు సామాన్యంగా ఒక విషయంలో పాండిత్య సముపార్జన కోరిక అధికంగా ఉన్న వాళ్ళలో ఉంటుంది

(2) వారి చదివే అలవాట్లు వారి మూర్తిమత్వ (వ్యక్తిత్వ) గుణగణాలపై ఆధారపడి ఉంటాయి.

(3) మూర్తిమత్వ గుణాలే కాకుండ ఈ అలవాట్లు తన కుటుంబంలో తనకున్న హోదా, తన తండ్రి వృత్తి, తనకుండే హాబీ, చదువుకు సంబంధించి వృత్తికి సంబంధించిన కార్యక్రమా లపై ఆధారపడి ఉంటాయి.

(4) అంతర్ముఖుల (introverts)లో చదివే అలవాట్లు బాగా ఉంటాయి

ఇంతవరకు మనం విద్యార్థుల సమస్యలపై జరిగిన పరిశోధన లను పరిశీలించాం. ఈ పరిశోధనలనుబట్టిచూస్తే నేటి విద్యార్థి ఉద్య మాలకు వారిలో రోజు రోజుకు పెరిగిపోతూన్న క్రమశిక్షణ రాహి త్యానికి కారణాలు చాలా ఉన్నాయని తెలుస్తోంది. అందులో ముఖ్యంగా పేర్కొనదగినవి-పడిపోతున్న విద్యా ప్రమాణాలు, నానాటికి ఉధృతమవుతూన్న దేశంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు, మారుతున్న సమాజపు విలువలు, కుటుంబ పరిస్థితులు మొదలైనవి.

పడిపోతున్న విద్యా ప్రమాణాల గురించి చెప్పుకునే ముందు మిగతా విషయాలను క్లుప్తంగా పరిశీలిద్దాం. ఇప్పుడు మొత్తం ప్రపంచాన్ని ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడ్డ దేశాలను బాధించే సమస్య ఆర్థిక సంక్షోభం. ఇందులో ద్రవ్యోల్బణం, ధరల పెరుగు దల మొదలైనవి వస్తాయి. దీనితో పాటు అప్పుడప్పుడూ తలఎత్తే రాజకీయ సంక్షోభం కూడా మన జీవితాలను దుర్భరం చేస్తోంది. పెరుగిపోతున్న నిరుద్యోగం, తరిగిపోతున్న వస్తుసంపద, సంఘంలో పతనమౌతున్న నైతిక విలువల వలన వచ్చే నల్లబజారు, గుప్త ధనం లాంటి సమస్యలు విద్యార్థులను బాగా కలచి వేశాయి.

ఇవన్నీ కలిసి అతను అటు కుటుంబంలోను, ఇటు సమాజంలోనుగూడ కొంతవరకు బాధ్యతారహితంగా ప్రవర్తించడానికి దారితీస్తున్నాయి. ఇప్పుడు మన రాష్ట్రంలో జరిగిన కొన్ని విద్యార్థి ఉద్యమాలను గురించి ఆలోచిద్దాం.

తెలుగు విద్యార్థులు - ఇటీవల ఉద్యమాలు

స్వాతంత్ర్యం రాక పూర్వం దేశంలో విద్యార్థులు లేవదీసిన ఉద్యమాలు చాలా వరకు ఒకే లక్ష్యం కోసం జరిగినవి. అది స్వాతంత్ర్య సముపార్జన. గాంధీగారి నాయకత్వంలో ప్రకాశపంతులు, పట్టాభి సీతారామయ్య, ఆచార్య రంగా మొదలగు తెలుగుస్వాతంత్ర్య యోధులు దక్షిణాదిన లేవదీసిన ప్రతిఉద్యమంలో విద్యార్థుల పాత్ర గణనీయం. క్విట్ ఇండియా ఉద్యమం తెలుగు విద్యార్థులను గూడ చాలా ఉత్తేజపరిచింది. ఆ రోజులలో ఉస్మానియా వంటి విద్యాలయంలో చదువుకొనే విద్యార్థులు చాలామంది నిజాం పరిపాలనను ఒకవైపు బ్రిటిష్ వారి పరిపాలనను మరియొకవైపు వ్యతిరేకించారు. తెలుగు వారిపై రుద్దబడ్డ ఉర్దూ భాషలో జరిగిన విద్యాబోధనాన్ని నిజాంపరిపాలన అవలంబించిన ప్రజావ్యతిరేక వైఖరులను నిరసిస్తూ నాగపూరు మొదలగు నగరాలలో వెళ్ళి వివరించారు. కొందరు విద్యార్థులు "పోలీసుచర్య" (1948) అయిన తర్వాత హైదరాబాదు రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో కలిసాక కాంగ్రెస్ పరిపాలన ఏర్పడినప్పుడు వీరిలో కొందరు ప్రభుత్వ యంత్రాంగంలో చేరారు.

తెలుగు విద్యార్థులు ముమ్మరంగా విధ్వంసక చర్యలకు దిగింది ప్రత్యేకఆంధ్రరాష్ట్ర సాధనకై పొట్టి శ్రీరాములుగారు ప్రాణత్యాగం చేసినప్పుడు(1952). తత్ఫలితంగానే ఏర్పడింది ప్రత్యేకఆంధ్రరాష్ట్రం. 1956లో హైదరాబాదురాష్ట్రంలో తెలుగుమాట్లాడే తొమ్మిదిజిల్లాలు

రాష్ట్రంలో ఉన్న పదకొండు జిల్లాలు కలిసి ఆంధ్రప్రదేశ్ ంది. పిదప వచ్చిన విద్యార్థి ఉద్యమాలలో ముఖ్యమైనవి ుగు- 1. విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారస్థాపన కోసం జరిగి నవి (1967-1972), 2. 1966 లో ఉస్మానియా విశ్వవిద్యాల యంలో స్వతంత్ర ప్రతిపత్తి (autonomy) పేరిట జరిగినది; 3. 1969 లో ప్రత్యేక తెలంగాణా సాధనకై జరిగినది; 4. 1972 లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం జరిగినది. ఆఖరివి రెండూ రాజకీయోద్యమాలు. మొదటి రెండూ ప్రభుత్వ ఉదాసీనతకు, జోక్యాలకు వ్యతిరేకంగా ిరిగినవి. మిగతావి ప్రజలలో ఏర్పడిన నిరాశా నిస్పృహలు, అను షణాలు, రాజకీయ నాయకులు స్వార్థం కోసం చేసిన ఎత్తుగడలు ైవఫల్యం వాటి కారణంగా లేవదీసిన ఉద్యమాలు. ఉక్కు కర్మా గార ఉద్యమం మాత్రం కొంత వరకు విజయం సాధించింది. మిగతావి దాదాపు అనుకొన్న లక్ష్యాలను సాధించలేవని చెప్పవచ్చు. ైవిధ్యపూర్ణ విద్యార్థిమన స్తత్వంలో ప్రమాణంలో, కొన్ని అవాంఛ నీయ పరిణామాలకు దారితీశాయి. అందుకాక వాళ్ళు ఒక విద్యా ంవత్సరం పోగొట్టుకున్నారు. వాని దుష్ఫలితాలు ఇప్పటికీ మనం ుగుచవిస్తున్నాం. ఇక కేవలం రాజకీయ నాయకులు అధికారంలో ుండడానికి చేసిన ప్రయత్నంలో తమకు ఉపయోగించుకున్నట్లు ిద్యార్థినాయకులు తర్వాత గ్రహించారు.

విద్యార్థి సంఘాలు

ఇతర రాష్ట్రాలలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ లో గూడా ప్రధాన రాజకీయ పార్టీల సిద్ధాంతాలను ప్రతిబింబిస్తూ విద్యార్థి వర్గాలున్నాయి. ఇందులో ముఖ్యంగా చేరొకనదగినవి:

విద్యార్థి వర్గం	రాజకీయపార్టీ
(i) a. నేషనల్ యూనియన్ ఆఫ్ స్టూడెంట్స్ (NUS 1950-60)	కాంగ్రెస్
b. యూత్ కాంగ్రెస్ (ఇప్పుడు)	,,
(ii) ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్	సి. పి. ఐ.
(iii) స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా	సి. పి. ఎమ్.
(iv) అఖిలభారత విద్యార్థిపరిషత్తు	జనసంఘం
(v) డెమోక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్ (DSU)	మార్క్సిస్టులలో వామపక్షీయులు
(vi) ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్ (PDSU)	,,
(vii) రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (RSU)	,,

ఇవే గాకుండా ఈ మధ్యనే ఏ పార్టీతో పెద్ద సంబంధాలు పెట్టుకోకుండా స్త్రీలకోసమై ప్రత్యేకంగా వెలిసిన వర్గం :

viii) ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఫర్ విమిన్ (Pow.) పిళ్ళ స్త్రీల పరిస్థితిని మెరుగుపరిచే ఉద్దేశంతో రకరకాల నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టారు. విద్యావంతులైన స్త్రీలలో వరకట్న అవాంఛనీయతను గురించి స్త్రీని సెక్స్ చిత్రాలలో అసభ్యంగా ప్రదర్శించే విషయం గురించి బస్తీలలో మురికివాటలలో ప్రభుత్వంవారు సంక్షేమ సంఘాలు నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి విభి

కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల విద్యార్థినులలో వీరి ప్రాబల్యం ఎక్కువగా ఉంది.

పడిపోతున్న విద్యా ప్రమాణాలు

Turmoil and Transition అనే పుస్తకానికి పీఠిక రాస్తూ హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్. ఎం. లిప్‌సిట్ మన దేశంలో ఉన్నత విద్యా విధానం గురించి ఇలా వ్యాఖ్యానించాడు.

"Indian higher education shows some of the clasic Patterns of a former colonial education system. Based on foreign examples, Indian higher education has been slow to adjust its new Post-independence environment. The University has expanded faster thah the economy, thus creating problems of educational unemployment".

పై వాక్యాలలో మన విద్యా విధాన వైపల్యం గురించి అన్ని కారణాలు దొరకకపోయినా, కొన్ని నిజాలు కొట్టవచ్చినట్టు అగుపడతాయి.

1817లో ఐరోపా దేశపు క్రైస్తవ మిషనరీలు మన దేశంలో కళాశాలలు స్థాపించినప్పుడు కేవలం ఒకే దృష్టితో స్థాపించారు. వారు భారతీయులను సాధ్యమైనంతవరకు పాశ్చాత్య నాగరికత మోజులో పడవేసి తద్వారా తమ మతంలోకి కలుపుకొనే ప్రయత్నం చేయడం జరిగింది. మెకాలె మహాశయుడు భారతీయులకు కావలసిన విద్యావిధానం గురించి ఒక పాలసీ గ్రంథాన్ని 'మినిట్' పేరుతో వ్రాశాడు. ఈ పుస్తకంలో ఆయన భారతీయ సంస్కృతికి బదులు పాశ్చాత్య సంస్కృతిని ప్రవేశపెట్టాలనీ, ఇందుకుగాను వీరికి

ఆంగ్లేయ భాషలో చదువును నేర్పుట అవసరమని వ్రాశాడు. ఇలాంటి విద్యను నేర్చినవారు మెకాలె పదజాలంలో "Indian in blood and colour but British in tastes, opinions morals and intellect"గా తయారవుతారు. మెకాలె భారతీయ సంప్రదాయాన్ని, విద్యా విధానాన్ని తన పుస్తకంలో నిరుపయోగమని వ్రాసిపుచ్చాడు.

బ్రిటిష్ వారి గ్రంథాలయంలోని ఒక మెల్ఫులోని పుస్తకాల విలువకు, యావచ్ఛాగతదేశమూ అరేబియా దేశాలలోని పుస్తక భాండాగారాల మొత్తము కూడ దానితో సరితూగవని వ్యాఖ్యానం చేశాడు. ఇంతకీ ఆంగ్లేయుల ముఖ్యోద్దేశం-తమ విద్యా విధానం ద్వారా తమకు అక్కరకు వచ్చే గుమాస్తాలను ఈ దేశంలో తయారు చేయడం. ఆంగ్లేయులు మన దేశాన్ని వదలిపెట్టి పోయినప్పటికి, మెకాలె ప్రవేశపెట్టిన విద్యా విధానం ఇంకా మనలను విడిచిపెట్టి లేదు. ఎక్కడొక్కడ గొన్ని మార్పులు తీసుకొచ్చినా మన జాతీయావసరాలకు, సంస్కృతి సభ్యతలకూ అనుగుణంగా మన విద్యా విధానం రూపొందించుకోకపోవడం మిక్కిలి శోచనీయం. చరిత్రను 'అశోకుడు ఎన్ని చెట్లు నాటించాడని, అక్బరుకు ఎంతమంది భార్యలని, లార్డ్ క్లైవ్ కుతంత్రాలేవని' మన క్లాసులలో నేర్పడమే తప్ప, అధునాతన పద్ధతులలో, విద్యార్థులకు అభిరుచిని కలిగించేవిధంగా మనం ఇంకా నేర్పలేకపోవడం, మన సిలబస్, మన బోధనా విధానాలు ఇంకా ఏ దుస్థితిలో ఉన్నాయో సులభంగా ఊహించవచ్చు. మారుతున్న సమాజ వ్యవస్థలో విద్యార్థికి తను నేర్చుకొంటున్న చాలా బోధనా విషయాలు, తన నిత్య జీవితానికి, ఉద్యోగ సాధన పొందడానికి ఏమాత్రం పనికిరానివిగా తోస్తున్నాయి. ఇక మూర్తిమత్వ సంపూర్ణ వికాసం గురించి చెప్పనక్కరలేదు. 70 నుండి 75% వరకు నిరక్షరాస్యత ప్రబలిన మన దేశంలో చాలా కుటుంబాలకు తమ పిల్లల

లను ఉన్నత విద్యాభ్యాసానికి పంపడం ఒక సూతన అనుభూతి. ఈ పటుంబాలలోని చాలామంది తల్లిదండ్రుల జీవితాంబరంలో విద్యా భానూదయు ప్రసక్తియే లేదు. స్వాతంత్ర్యం వచ్చాక, ప్రభుత్వ ప్రోత్సాహంతోనై తేనేమి, సమాజంలో పెల్లుబికిన సూతన చైతన్య తోనై తేనేమి, తమ పిల్లలను పాఠశాలలకు పంపడం మొదలు పెట్టారు. వీరిలో చాలామందికి తమ పిల్లలు ఏమి చదువుతున్నారో, ఎంతవరకు యోగ్యతలొతున్నారో తెలియని పరిస్థితిలో ఉన్నారు. మరికొంతమందికి తమ పిల్లలు ఏదో డాక్టర్లయిపోవాలనో, ఇంజనీర్లుగా తయారుకావాలనో కోరికతో తమ పిల్లలు అర్హతను, అభిరుచిని తెలుసుకోకుండా బలవంతంగా ఆ కోర్సులలోనే ప్రవేశపెడుతున్నారు. తత్ఫలితంగా మిడి మిడి జ్ఞానం కలిగిన డాక్టర్లూ, ఇంజనీర్లూ కర్మాగారాల్లో ఉత్పత్తి అవుతున్న వస్తువుల్లా సమాజపు మార్కెట్‌లో చలామణి కాలేకపోతున్నారు.

అభివృద్ధి చెందిన దేశాలలో-ముఖ్యంగా పాశ్చాత్య ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశానికి విద్యార్థి ప్రత్యేక ప్రజ్ఞలను (Aptitudes) అతడు సాధించిన విద్యా పరిజ్ఞానాన్ని (Academic achievement)అభిరుచులను మొదలగువాటిని మనోవైజ్ఞానిక పరీక్షల ద్వారాపరీక్షిస్తారు. ఈపరీక్షలలోఉత్తీర్ణులైనవిద్యార్థులను కళాశాలతర గతులలోచేర్చుకొంటారు. వారితల్లిదండ్రులు తమపిల్లల అభిరుచులను అర్హతలనుబట్టి ఆయా కోర్సులలోకి పంపిస్తారు. ఈ పద్ధతిలో రెండు ముఖ్య లాభాలున్నాయి. (1) విద్యార్థి తన అభిరుచినిబట్టి అర్హతను బట్టి చదువుతాడు కాబట్టి అందులో రాణించడానికి అవకాశముంటుంది. (2) జాతి దృష్ట్యా అర్హత ఉన్న విద్యార్థులు రకరకాల ఉద్యోగాలలో అభ్యర్థులుగా లభిస్తారు కాబట్టి మానవశక్తి వృధా కాకుండా వారి పరిజ్ఞానాన్ని, సేవను సద్వినియోగంచేసుకోవటం జరుగుతుంది.

మెకాలే ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్యా విధాను చాలా వరకు బ్రిటిషువారి సామ్రాజ్య పరిరక్షణకు తోడ్పడినప్పటికీ మన దృక్పథంలో కొన్ని మార్పులు తెచ్చిందన్న సత్యం మరువరాదు. బెంగాలులో రామమోహనరాయ్, మహారాష్ట్రలో దాదాభాయి నౌరోజీ, బాలగంగాధరతిలక్ మొదలగు సంఘ సంస్కర్తలు బాధితోవ్యవసాయకారులు ఈ విద్యా విధానం ప్రభావంలోనే పెరిగారు. సాంప్రదాయపు సంకెళ్ళ నుండి బానిస విధానాల నుండి ఆధునికత మార్గాలవైపు స్వేచ్ఛా స్వాతంత్ర్య ఉద్యమాలవైపు వీరి మనస్థితిని మళ్ళించారంటే వీళ్ళను పాశ్చాత్య ప్రజోద్యమాలు అక్కడి మేధావుల రచనలు బాగా ప్రేరేపించాయని చెప్పవచ్చు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు మహా నగరాలలో 1857లో ప్రప్రథమంగా ఆంగ్లేయులు విశ్వవిద్యాలయాలు స్థాపించే వరకు అసలు మనదేశంలో ఉన్నత విద్యకు (ఆధునిక అర్థంలో) పునాది రాళ్ళే లేవు. ఈ విశ్వ విద్యాలయాలు లండన్ విశ్వవిద్యాలయ నమూనాపై అనుబంధిక సంస్థలు (affiliating institutions)గా పనిచేయ నారంభించాయి. 1857లో 27 కళాశాలలు మాత్రమే ఈ మూడు విశ్వవిద్యాలయాల అనుబంధంలో ఉంటే 1882నాటికి వీటి సంఖ్య 72వరకు పెరిగింది. అంటే భారతీయులలో పాశ్చాత్య విద్యా కాంక్ష కొద్ది కాలంలోనే బాగా వృద్ధి చెందినదని చెప్పవచ్చు. కాని ఈ విద్య చాలవరకు పాశ్చాత్య నాగరికతకు అలవాటుబడ్డ ఉన్నత తరగతి కుటుంబాల పిల్లలకు, ప్రభుత్వ ఉద్యోగాభిలాషతో సివిల్ సర్వీసు మొదలగు వాటిలో ప్రవేశించగోరే సంపన్నులకు పరిమితంగా ఉండేదని చెప్పవచ్చు. ఆట్టి విద్యార్థుల సంఖ్య జనాభాతో పోల్చి చూస్తే చాలా తక్కువ.

రాను రాను వీరి సంఖ్య పెరగసాగింది. కళాశాలలలో వెళ్ళే విద్యార్థుల సంఖ్య 1950లో 2,63,000 అయితే 1960 నాటికి

6,45001కు పెరిగింది. 1966లో వీరి సంఖ్య 10,94,000. ఈ ప్రకారంగా ఉన్నత విద్యా వ్యాప్తి త్వరితగతిలో జరిగినప్పటికీ దాని నాణ్యత కొంతవరకు దెబ్బతినిందనే చెప్పాలి. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశంలోని పల్లె ప్రాంతాలలో గూడా ఉన్నత విద్యా వ్యాప్తి చురుకుగా కొనసాగింది. కాని తగిన వసతులు లేకపోయినందువలన, మంచి శిక్షణ పొందిన అధ్యాపకులు దొరకనందువలన ఈ విద్యా వ్యాప్తి అధ్యాపకుల సంఖ్య పెరగడంవలకే పరిమితమైందిగాని విద్యా ప్రమాణాలు చెప్పుకోవగ్గంతగా పెరగలేదు. కొన్నిచోట్ల తగ్గడం గూడా జరిగింది. అయితే ఉన్నత విద్యవల్ల ముఖ్యంగా ఒరిగిన లాభం ప్రజలలో చైతన్యం కలగడం ఏమన్నా దృక్పథం ఏర్పడడం, రకరకాల ఉద్యోగాలకు అర్హత సంపాదించుకోవడం. కాని దీనితోపాటు సంఘంపైన, ప్రభుత్వంపైన విద్యార్థులకు తగిన అవకాశాలు కల్పించే కొత్త బాధ్యత ఏర్పడింది.

సాంప్రదాయికంగా మన సమాజంలో కులవృత్తులుండడం మూలాన ప్రజలు చిన్నప్పట్నుంచీ తమ తమ వృత్తులకు అలవాటు పడేవాను. కొత్తగా ఉద్యోగాలను వెదుక్కునే అవసరం వారికుండేది గాదు. కాని విద్యాభ్యాసంవలన ముఖ్యంగా ఉన్నత విద్యవలన తమ కులవృత్తులను విడనాడి పట్టణాలలో గౌరవప్రదమయిన ఉద్యోగాల కోసం ప్రయత్నించడం మొదలుపెట్టారు. దీనితో వాళ్ళ కుటుంబాలకు ప్రభుత్వానికి కొన్ని కొత్త సమస్యలు ఏర్పడ్డాయి. వీరు పట్టణాలకు వెళ్ళినప్పుడు తమ కుటుంబాలకు దూరంగా కొత్త సంసారాలు ఏర్పరచుకోవడం, ఖర్చుల పెరుగుదలతోబాటు కుటుంబ వ్యవస్థలోనే మౌలికమైన మార్పులకు దారితీసింది. ఉదాహరణకు ఉమ్మడి కుటుంబాలు విడిపోవడం అందువలన యువకులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొనే అవకాశమేర్పడడం, ఇంటి పెద్దల పెద్దరికం కాస్త సన్నగిల్లడం మొదలైనవి.

ప్రభుత్వానికి ఏర్పడ్డ సమస్యలు ముఖ్యంగా రెండు: (1) చదువుకున్నవారికి తగిన ఉద్యోగావకాశాలు కల్పించడం; (2) తమ పాలనా విధానాలను విమర్శించగలిగే సూతన విద్యావర్గమొకటి ఏర్పడడం. ఈ రెంటికి మధ్య కొంత కార్యకారణ సంబంధం లేక పోలేదు. సరియైన ఉద్యోగం దొరకనివాడు నిరాశా నిస్పృహలకు గురై సమాజానికి మేలుచేయలేని భారంగా తయారుగావడమో లేక విప్లవవాదిగా మారి సంఘంపై ప్రభుత్వంపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శించడమో జరిగే సంగతి మనకు తెలుసు. ఈ రోజుల్లో విద్యార్థి వర్గంలో ఈ నిరాశా నిస్పృహలు బాగా పెరిగిపోయాయన్న విషయం మనం ఎరిగిందే. దీనిమూలంగా కొందరు సక్సలైట్లలా ఉగ్ర (విప్లవ)వాదానికి ఉద్యమిస్తున్నారు. మరికొందరు చిలువలు పలువలుగా కళాశాల ఆవరణలలో అలజళ్ళను కేవడియడం అవసరమైన ధిక్కార ధోరణి అలవర్చుకోవడం తమ శక్తి సామర్థ్యాలను వ్యర్థం చేసుకోవడం మొదలైనవి మనం చూస్తున్నదే. మన యువ శక్తిని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకోలేకపోయినందువలన మన దేశం ఎంత నష్టపోతుందో ఆలోచిస్తే మనం దిగ్భ్రమ చెందకపోము. ఒక వ్యక్తిని సాధారణ పట్టభద్రుని (B.A., B.sc., B.com) చెయ్యడానికి అయ్యే తలసరి ఖర్చు సుమారు 2500/-రూ.లు. కాని మన ప్రజల తలసరి ఆదాయం సుమారు 350/-రూలు మాత్రమే. సాంకేతిక పట్టభద్రుని (B.E) వైద్య పట్టభద్రుని M.B.B.S) తయారుచెయ్యడానికి అయ్యే ఖర్చు ఇంకా ఎన్నో రెట్లు ఎక్కువ. ఇంత ఖర్చుపెట్టి రూపొందించిన విద్యాధికులను మన దేశం సద్వినియోగం చేసుకోలేకపోవడంవలన వాళ్ళు విదేశాలకు వెళ్ళి అక్కడ స్థిరపడి ఆ దేశాల ఆర్థిక స్థోమతను పటిష్టం చెయ్యడానికి తోడ్పడడం జరుగుతోంది. దీనివలన మనకు వాళ్ళవలన జరగవలసిన మంచి జరగక పోగా పెట్టుబడి దృష్ట్యా బాగా నష్టం జరుగుతోంది.

మన జాతీయావసరాలను వ్యక్తుల శక్తి సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకోకుండా కొనసాగే విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు రావాలని చాలా మంది విద్యావేత్తలు, మేధావులు స్వాతంత్ర్యం వచ్చిన లగాయతు అభిప్రాయపడుతూ వచ్చారు. కాని విద్యా విధానంలోగాని, పరీక్షా పద్ధతుల్లోగాని, విద్యార్థులను కళాశాలల్లో చేర్చుకోవడంలోగాని మౌలికమైన మార్పులు రాకపోవడం కడుశోచనీయము. దీనికి ముఖ్య కారణాలు అధికారంలో ఉన్న విద్యావేత్తల ఉదాసీనత, గమ్యరహిత ప్రభుత్వ విధానాలు. ఇక్కడ ఇంకో విషయం గూడా చెప్పుకోవాలి. సాంకేతిక రంగంలో విజ్ఞాన శాస్త్రాలలో అనేక కొత్తవిషయాలు కనిపెట్టబడుతున్న ఈరోజుల్లో జ్ఞాన ప్రగతి పుమ్మరంగా జరుగుతోంది. మనం కళాశాలల్లో బోధిస్తున్న విషయం ఒక దశాబ్దం తర్వాత పనికిరాని ప్రాచీన పరిజ్ఞానంగా మారే ప్రమాదముంది. భారతీయవిద్యావిధానం ఆధునికపరిజ్ఞానపరిధికి ఎప్పటికప్పుడు దూరంగానే ఉండిపోవడం జరుగుతోంది. మనం బోధిస్తున్న విషయాలు వ్యక్తిగత అవసరాలనుగాని సామాజిక అవసరాలనుగాని తీర్చలేకుండాపోతున్నాయి. ఎంతసేపటికీ పుస్తకచదువులు పరీక్షలు మేనా అని అనిపిస్తుంది.

విద్యా సంస్కరణలు సూచించడానికి ప్రభుత్వం ఎన్నో సంఘాలను నియమించింది. వాటిలో ముఖ్యమైనవి మొదలియార్, రాధాకృష్ణన్, కొఠారి కమిషన్లు. ఇటీవలో డి. యస్. కొఠారి కమిషను ముఖ్యంగా సమగ్ర జాతీయ విద్యా విధానాన్ని రూపొందించే లక్ష్యంతో ఎన్నో సిఫారసులు చేసింది. అడపాదడపా మార్పులు తప్ప మౌలికంగా మన విద్యా విధానంలో మార్పులు రాకపోవడం చింతించవలసిన విషయం. ఈ స్తబ్ధత నేటి విద్యార్థి సమస్యలకు మూలకారణం అనడంలో అతిశయోక్తి లేదు.

విద్యా విధానంలో రావలసిన మార్పులు

ప్రస్తుత విద్యా విధానం స్వార్థానికి పరమార్థానికి రెంటికీ ఉప యోగపడదన్న భావన విద్యావేత్తలలోనే గాకుండా యువకులలో గూడ ఏర్పడింది. 1974లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖవారు "యువకులు-ఉద్యోగిత" అను విషయంపై ఏర్పాటు గోష్ఠి కార్యక్రమంలో నేను పాల్గొనడం జరిగింది. అందులో పాల్గొన్న చాలామంది యువకులు ఇప్పుడున్న కళాశాల లను విశ్వవిద్యాలయాలను మూసేసి ఆ భావనలను ఉత్పత్తి సాధక కార్యకలాపాలకు అనువుగా మార్చాలని గట్టిగా వాదించారు. ఈ రోజు మన దేశ పరిస్థితులనుబట్టి చూస్తే వారి వాదన సమంజసమైన దేననిపిస్తుంది బట్టీపట్టి పరీక్షలు పాసై ఏదో ఒక డిగ్రీ సంపాదించు కొని ఉద్యోగాలులేక చాలామంది యువతీ యువకులు నిరాశా నిస్పృహాలకు గురిఅవుతున్నారు. వాళ్ళు చదువుకున్నారు కాబట్టి కాయకష్టాలకు ఇష్టపడరు. 'రెంటికీ చెడ్డ రేవడి'లా అటు కుటుంబ వృత్తులకూ పనికిరాక, ఇటు ఉద్యోగాలు దొరక్క కనాకష్టా లనుభ విస్తున్నారు. ఎలాగూ ఈ డిగ్రీలతో ప్రయోజనంలేదు కాబట్టి కష్ట పడి చదివి సంపాదించుకోవలసిన అవసరమేమిటని కాపీకొట్టో, పరి ష్రాధికార్లను బెదరించో, దొంగతనంగా అచ్చువేసుకొనో డిగ్రీ ఉంది అనిపించుకుంటున్నారు.

ఇన్ని లోపాలున్న ఈ విద్యా విధానాన్ని సునిశిత పరిశీలనకు గురి చెయ్యాలంటే ఈ కింది అంశాలను పేర్కొనవలసి ఉంటుంది.

(1) విద్యాన్యాస కాలపరిమితి
(2) విద్యా విషయాలు
(3) బోధనా పద్ధతులు
(4) పరీక్షా పద్ధతులు

(5) అధ్యాపక-అధ్యాసక సంబంధాలు
(6) పాఠ్య గ్రంథాలు మొదలగువాటి అందుబాటు
(7) గ్రంథాలయాలు-బోధనా పరికరాలు.

ప్రస్తుత పరిస్థితులలో వీటిని గురించి విషయం క్లుప్తంగా తెలుసుకొందాం.

ఒక వ్యక్తి ఎక్కడా తప్పకుండా M.A. డిగ్రీ పుచ్చుకోవాలంటే 17 సంవత్సరాలు చదవవలసి ఉంటుంది. అంటే తన చదువు కొనసాగిస్తూ నిండగనే మొదటి తరగతిలో మొదలుపెట్టితే M.A అయ్యేటప్పటికి 22 సంవత్సరాలు నిండుతాయి. ఇన్నేళ్లు ఒక విద్యార్థి తన క్రియాత్మక జీవితాన్ని బట్టీపట్టే పనిపై వెచ్చించడం అనేది దారుణమైన విషయం. ఇన్నేళ్లు ధారపోసి తాను నేర్చేదేమిటి, సాధించేదేమిటి అని ఈనాటి యువకులు ప్రశ్నిస్తున్నారుగదా! పుస్తకాలలో ఎవరో ఏదో చేశారని తెలుసుకుంటున్నాడేగాని తన బుద్ధిని ఉపయోగించి సృజనాత్మక ప్రక్రియ అని అనిపించుకోగలది ఏదైనా చెయ్యగలుగుతున్నాడా అన్నది వాళ్ళ ప్రశ్న. ఇక బోధనా పద్ధతుల గురించి చెప్పకక్కర్లేదు. క్లాసులో నోట్సు వ్రాయించినా, కబుర్ల కథల రూపంలో విషయం బోధించినా, స్వంత ఆలోచనలకు తావు తెలుసుకొన్న విషయాన్ని సరిగా సమన్వయించుకోవడానికి తావు లేదని వాళ్లు గోల పెడ్తున్నారు. దీనికితోడు వాళ్లు నేర్చుకొనే విషయాలు తమ నిత్య జీవితానికి ఏమాత్రం పనికిరావని వాళ్ళ ఫిర్యాదు. ఇక పరీక్షల విషయం ఆలోచిద్దామా అంటే అది అభ్యాసకుల జ్ఞాపకశక్తిని పరీక్షిస్తాయేగాని స్వంత ఆలోచనాశక్తినిగాని విమర్శనాదృష్టినిగాని, వాళ్ళు సమన్వయించుకొని జీర్ణించుకొన్న విషయ పరిజ్ఞానాన్నిగాని పెద్దగా పరీక్షించవు.

ఇది జనసమూహాల యుగం. ఎక్కడ చూసినా ఏ విషయంలో కూడ న్యాయం చేకూర్చలేనంతమంది ఉండడం జరుగుతోంది. ఈ

పరిస్థితి తరగతి గదులలో గూడ తప్పదు. ఒక అధ్యాపకుడు క్రిక్కిరిసిన తరగతిని సంబోధించి పాఠం చెప్పాలంటే న్యాయం చేకూర్చలేడనేది చెప్పనక్కర్లేదు. అతని శక్తికి మించినపని చేయవలసి వచ్చేటప్పటికి అతని బోధనా పద్ధతిలోని నాణ్యత దెబ్బతినడం సహజం. ఇది అతనిలో విద్యార్థులపట్ల ఉదాసీన వైఖరికి కూడ దారితీయవచ్చు. ఒక్కొక్కప్పుడు అధ్యాపకులు తమ విద్యార్థులకన్న తామే గొప్ప పండితులమని వాళ్ళు ఏమీ తెలియని పామరులన్న గర్వధోరణిని చూపిస్తారు. ఇవన్నీ విద్యార్థులలోని వ్యతిరేక ధోరణులకు దారితీస్తాయి.

పాఠ్య పుస్తకాల అందుబాటు విషయంలో మన పరిస్థితి చాలా శోచనీయంగా ఉంది. ముద్రణా ఖర్చులు ఎక్కువైనందువలన కాగితం ధర తారాస్థాయి అందుకొన్నందువలన ఈ రోజులలో పుస్తకాల ధర ఎక్కువై మన పిల్లలు కొనలేని స్థితిలో ఉన్నారు. అభవా వాళ్ళు కొనగలిగినా కొన్ని పుస్తకాలు సమయానికి దొరకపు. అసలు పుస్తకాలు లేనందువలన కేవలం 'గైడ్స్'పైదనో లేక తరగతిలో చెప్పే 'నోట్స్'పైదనో ఆధారపడడంవలన పిల్లలకు సులువైన లడ్డదార్లు తొక్కే అలవాట్లు ఎక్కువై కష్టపడి చదివి నేర్చుకొనే పద్ధతి మర్చిపోవడం జరుగుతోంది. దీనివలన ఊహించరాని అవినీతి, డబ్బు దోసుకొనే ధోరణులు ప్రబలి విద్యా ప్రమాణాలు దెబ్బతినిపోవడానికి తోడ్పడుతున్నాయి. పిల్లలకు పుస్తకాలు అందుబాటులో ఉండవు సరిగదా గ్రంథాలయాల్లో కూడ అవసరమైన పుస్తకాలు దొరకవు. దొరికినా తగినన్ని ప్రతులు ఉండవు. ఈ పుస్తకాల కొరతవలెగాక విజ్ఞానశాస్త్ర అధ్యయనానికి అవసరమైన పరికరాలు, సమర్థవంతమైన బోధనకు ఉపకరించే పరికరాలు అన్ని విద్యాలయాల్లోనూ ఉండవు. దీనికి కారణాలు ఆర్థిక వనరులు తక్కువ కావడం, పాలకవర్గంలో వీటిపై శ్రద్ధాసక్తులు లేకపోవడం,

వీటి అవసరం గురించి అందరికీ పూర్తిగా తెలియకపోవడం మొదలైనవి.

ఈ దుర్భర పరిస్థితిని చక్కదిద్దుకోవాలనుకుంటే మనం తీసుకోవలసిన చర్యలను గురించి ఆలోచించే ముందు మన విద్యా విధానం గురించి లక్ష్యాలను నిర్ణయించుకోవాలి. విద్యాభ్యాసం వలన ఒక వ్యక్తిలో జరగవలసిన విషయాలు—

(1) ప్రవర్తనా పరివర్తన (Behavioral transformation)
(2) విషయ జ్ఞానాన్వయం
(3) ప్రతిభా ప్రజ్ఞలు వెలికి రావడం
(4) సృజనాత్మక శక్తి పెంపొందడం
(5) విచక్షణ, స్వంత ఆలోచన, హేతువాద దృష్టి మొదలైనవి అలవడడం.
(6) నిత్యజీవితంలో ప్రయోజనకరంగా తయారుకావడం
(7) సంఘ జీవిగా సిద్ధపడడం
(8) స్వయం ఉపాధి శక్తి కలుగడం
(9) సంఘ ప్రగతికి దోహదకారి కావడం
(10) వ్యక్తిత్వ వికాసం (Development of Personality)

ప్రస్తుతం ఈ లక్ష్యాలను కాస్త వివరంగా పరిశీలిద్దాం. ప్రవర్తనా పరివర్తన అనేది సకల విద్యలకు మౌలికమైన లక్ష్యం. వ్యక్తి ఏ కొత్త విషయాన్ని నేర్చుకొన్నా ఆ సాధనలో తన కొంత మార్పు చెందుతాడు. ఈ మార్పు సాధారణంగా ప్రగతి మార్గంలోనే ఉంటుంది. ఉదా:- ఒక అపరాధి కేవలం కారాగారవాస శిక్షతో బాగుపడతాడన్నది అసంభవం. అతని ఆలోచనల్లో ప్రవర్తనల్లో ఒక

మేమిటి అతని సంపూర్ణ వ్యక్తిత్వంలో మార్పు తీసుకరావాలంటే దానికి తగినట్లు అతనిని మైయిళ్ళను బదులు వేరే సంస్కరణ గృహాల్లాంటి వాటిలో ఉంచడం మేలు. ఈ సంస్కరణ గృహాలు ఆధునిక పద్ధతిలో విద్యా ప్రబోధం ద్వారా మానసిక చికిత్స ద్వారా అతనిలో ఉన్న హానికర భావాలన్నిటిని తొలగించి అతనిలోని చైతన్య స్రవంతిని సరియైన పంథాలోకి మళ్ళించి నూతన సాంఘిక లక్ష్యాలను అతని మేధలో నాటి పైన చెప్పిన విద్యా విధాన లక్ష్యాలను సాధించవచ్చు. ప్రవర్తనా పరివర్తన ఇలాంటిదే.

తరువాతి నాలుగు లక్ష్యాలు వ్యక్తియొక్క మేధకు సంబంధించినవి. మానవుడికి జంతుపుకూ ముఖ్య భేదం ఈ మేధేగదా! ఈ మేధకు పదునుపెట్టి బాగా సద్వినియోగంలోకి తీసుకరాలేని విద్యా విధానం వ్యర్థ ప్రయాస ప్రవృత్తిమేగదా!

ముందు విషయజ్ఞాన అన్వయం అంటే ఏమిటో తెలుసుకొందాం. వ్యక్తి తాను పుస్తకాల్లో చదివింపగాని జీవితానుభవం ద్వారా తెలుసుకొన్నదిగాని పూర్తిగా అర్థం చేసుకొంటేనే తప్ప అతనికి దానిని ఇతర విషయాలతో అన్వయించుకొనే వీలు కలుగదు. అన్వయించుకొంటేనేగాని అది అతని జ్ఞానాగారంలో ఒక భాగం కాలేదు. ఫెస్టింజర్ అనే అమెరికన్ మనోవిజ్ఞాని చెప్పినట్లు మన జ్ఞానాగారంలో ఇంతవరకు ఉన్న విషయాలలో పొందిక (దాని [illegible] లేని ఒక విభిన్నత (dissonance కలిగి ఉన్న భావం చేరినట్లయితే అది సంచలనం వేగదీసి మన వైఖరి చురుకుదనం పర్చరుస్తుంది. అతని జ్ఞానాగారం గుప్తమై ఎవ్వరికీ ఏనియోగపడకుండా ఉంటే అంటే విద్యా విధానం దెబ్బతిన్నట్లే. అలా కాకుండా అతనికి విద్య సరిగా అబ్బిదంటే అతనిలో సహజంగా ఉన్న ప్రతిభా ప్రజ్ఞలు వెలుపలికి ప్రజ్వరిల్లి, అతనిలోని జ్ఞానప్రభ నల్దెసల

ప్రసరిల్లి, అతనితో ఉన్న సృజనాత్మక శక్తి పెంపొంది తద్వారా నూతన జ్ఞానసృష్టికి దారితీయాలి. ఇవన్నీ అతనిలో ప్రతి చిన్న విషయంలో గూడా పూర్తి విచక్షణా దృక్పథంతో స్వంతంగా ఆలోచించి హేతువాద దృష్టిని దృఢపరచే విధంగా ఉండాలి. ఒక ముక్కలో చెప్పాలంటే ప్రతి వ్యక్తిలో నిగూఢంగా ఉన్న సహజ శక్తి సామర్థ్యాలను విజృంభింపజేసినప్పుడే విద్యా విధాన లక్ష్యం సిద్ధించినట్లు.

మనిషి కేవలం ఆలోచనా లోకంలోనే ఉండిపోలేదుగదా! భూమిమీద పడ్డందుకు భుక్తిచూచుకోవాలిగదా! పైన మనం అనుకొన్న మేధావికాసం అతని శారీరిక సాంఘిక అవసరాలకు కూడా పనికిరావాలి. దీనికిగాను అతను తన బాధ్యతలను హక్కులను విపులంగా తెలుసుకోవాలి. దీనితోపాటే అతను సంఘంలో ఎలాటిపాత్ర వహించాలో పూర్తిగా అర్థంచేసుకొనే తెలివితేటలు అబ్బాలి. తనకూ ఇతరులకూ ఉపయోగపడే వాడిగా తయారు కావాలన్నమాట! అంటే అతను ఏదో ఒక రకమైన స్వయం ఉపాధిశక్తిని సంపాదించుకోవాలి. ఆశక్తి తన అవసరాలుపోగా ఇతరులకు ఉపయోగపడాలి. (ఈ స్వయం ఉపాధిశక్తి లేకనే ఎవ్వరికీ పనికిరాని తరం నేడు తయారైందా అనిపిస్తోంది). ఇవన్నీ అతను సంఘ ప్రగతి దోహదకారి అయ్యేట్లు చెయ్యాలి. సంఘ ప్రగతి కేవలం ఆర్థిక సామాజిక విలువలకేకాక నైతిక, పారమార్థిక విలువలకుగూడ సంబంధించినది. అంటే అతను సాంఘిక న్యాయం, రాజకీయ న్యాయం, నైతిక న్యాయం, ధార్మిక న్యాయం, మొదలైన వానిని సాధించడంలో తన విజ్ఞాన సహాయంతో తగినపాత్ర వహించాలి.

ఈ లక్ష్యాలన్నిటిలోకి మరుగూయమూనమైనది వ్యక్తిత్వ వికాసం. ఇది చాలావరకు సామాజీకరణపై ఆధారపడినప్పటికీ విద

సామాజీకరణంలో ఒక భాగం కాబట్టి ఉత్తమ వ్యక్తిత్వం అనేది ఒక మనిషి విలువల ద్వారా, వైఖరులద్వారా వ్యక్తమౌతుంది. కాబట్టి బాల్యావస్థనుండే మంచి విద్యా బుద్ధులు గరిపితేతప్ప మంచి వ్యక్తిత్వానికి పునాదులేర్పడవు. వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించాలంటే పైన అనుకొన్న ఆలోచనా సరళిలో స్వేచ్ఛా స్వతంత్రాలు, గౌరవ, హేతువాదం ఎంతో అవసరం. అంటే విద్య ప్రవర్తనా పరివర్తనతో మొదలిడి మేధకు పదును పెట్టి సాంఘిక విలువలు తెలియజేసి వ్యక్తిత్వ వికాసానికి దారి తీస్తుందన్నమాట !

ఈ ఉత్తమ లక్ష్యాలు సాధించాలంటే ఎటువంటి ఉత్తమ విద్యా విధానం రూపొందించుకోవాలో ఇక చర్చించుకుందాం. ఈ చర్చ కూడా ప్రస్తుత విద్యా విధానాన్ని పరిశీలించేటప్పుడు చెప్పిన ఏడు అంశాల ప్రాతిపదికమీదనే జరుగుతుంది.

మొదట విద్యాభ్యాస కాలపరిమితితోపాటు బోధనా విషయాలను గురించి గూడా పరిశీలిద్దాం. నగరాలలో ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాలలలోతప్ప ప్రస్తుతం శిశు విద్యాలయాలు (Preschool Education) లేవు. కాని ఇలాంటి శిక్షణ శిశు ప్రజ్ఞాప్రావీణ్యాలను పెంచడమే కాకుండా అతని సామాజీకరణ ప్రక్రియలో బాగా తోడ్పడుతుంది. మనోవిజ్ఞాన పరిశోధనల ద్వారా తెలిసిందేమిటంటే శిశు ప్రాయంలో ప్రజ్ఞ (intelligence) ఎంత వేగంగా వృద్ధిచెందుతుందో వ్యక్తిజీవితంలో మరే ప్రాయంలో గూడా జరుగదు. కాబట్టి ఈ ప్రాయంలో వ్యక్తి మెదడుకు ప్రేరణ ఎంతో అవసరం. తదనుగుణమైన వాతావరణం గృహంలోకంటే గూడా క్రమబద్ధమైన ఆధునిక విద్యా పద్ధతులపై ఆధారపడి పనిచేసే శిశు శిక్షణా కేంద్రాలలో లభిస్తుందని మనం తెలుసుకోవాలి. అందువలన ప్రతి బిడ్డను 3 సంవత్సరాలు నిండగనే ఆ కేంద్రాలలోచేర్చి రెండు సంవత్సరాల

అవనిగడ్డ, కృష్ణాజిల్లా

శిక్షణ తరువాత సాధారణ విద్యా వాతావరణంలోకి ప్రవేశపెట్టాలి. ఈ రెండేళ్ళ కాలంలో శిశువుకు కొద్దిపాటి అక్షరజ్ఞానంతోపాటు, ఆటపాటల వలన బొమ్మలతో ఆడడం, తోడిపిల్లలతో సఖ్యత స్నేహం సమూహాలు ఏర్పరచుకోవడం లాంటివి జరగాలి. అంతేగాక అతని పరిపక్వతా ప్రక్రియకు (maturation process) పునాదులైన కొన్ని మూర్తభావనలు (concrete concepts) ఇక్కడే ఏర్పడతాయి.

ఇక ప్రాథమిక విద్య గురించి. ఇది పిల్లలు ఐదు సంవత్సరాలు నిండగనే ప్రారంభించి తొమ్మిది సంవత్సరాలు నిండేవరకు సాగుతుంది అంటే నాలుగు సంవత్సరాలపాటు ఈ నాలుగు సంవత్సరాల అభ్యాసాన్ని ఒకే ప్రమాణం (unit)గా భావిస్తూ విద్యా బోధన అభ్యాసం సమగ్ర పద్ధతిలో జరగాలి. ఏమంటే చెప్పాలంటే పిల్లల శక్తి సామర్థ్యాలను బట్టి పరిజ్ఞానార్జనను బట్టి ఒక్కొక్క విషయంలో ఒక్కొక్క దశ చేరుతూ ఉండవచ్చు. ఉదా — ఒక విద్యార్థి ఒక విషయంలో తెలుగు గాని మరి ఏ భాషలోనైనా ఒక దశలోను లెక్కలలాంటి వేరే విషయంలో మరొక దశలోను ఉండే అవకాశం ఇవ్వాలి. అంటే అతను వయస్సును బట్టిగాక విషయ గ్రాహ్యతను బట్టి వివిధ దశలకు చెందవచ్చు ఇలా జరగాలంటే ఈ నాలుగు సంవత్సరాలకు సమగ్రంగా ఒకే పాఠ్య ప్రణాళిక (syllabus) రూపొందించుకోవాలి. ఆ వయసుకైన పిల్లలకు అనుగుణ ప్రణాళికను పాఠశాలలోని ఉపాధ్యాయులే తయారు చేసుకోవచ్చు. ఈ ప్రాథమిక విద్య కోసం వెచ్చించే మొత్తం కాలంలో మూడవ వంతు చేతి పనులకు, గదులు పరిశుభ్రపరచడం, మొక్కలు నాటడం, వాటికి నీళ్ళు పోయడం మొదలైన శారీరక శ్రమలకు వెచ్చించాలి. ఇట్టి విద్యవలన అమూర్త భావనలు (Abstract concepts) ఏర్పడడమే కాక ఒళ్ళొంచి పనిచేసే మనస్తత్వం, అటువంటి పనులపై గౌరవం ఏర్పడతాయి. ఇప్పుడే వాళ్ళకు చదువను, వ్రాయను, స్పష్టంగా మాట్లాడను నేర్చుకుని

మౌలికమైన గణిత పరిజ్ఞానంతోపాటు భౌగోళిక, చారిత్రిక విషయాలు గూడ తెలుసుకుంటారు. ఈ దశలో పాఠ్య ప్రణాళికలో చేర్చే విషయాలు పిల్లవాని బుద్ధి చురుకయ్యే విధంగాను, ప్రవర్తనా పరివర్తనకు దారితీసే విధంగాను ఉండాలి.

ఇప్పుడు మాధ్యమికవిద్యగురించి ఇది పిల్లలు తొమ్మిది సంవత్సరాలు నిండి నప్పటి నుండి పన్నెండు సంవత్సరాలు నిండే వరకు జరుగుతుంది. అంటే మొత్తం మూడు సంవత్సరాలు. ఈ దశలో మూర్తా మూర్త భావాలు స్థిరీకరణ పొందుతాయి. సంఘీభావం, సహకార సుహృద్భావాలు పెంపొందుతాయి. చదువు గూడా తదనుగుణంగానే ఉండాలి. ప్రాథమిక విద్యాదశలో వలెనే ఇక్కడకూడా మూడవ వంతుకాలం కాయకష్టానికి, చేతిపనులకు వెచ్చించాలి.

ఇప్పుడు విషయాన్వయ కౌశలం సుస్థిరమౌతోంది. భౌగోళిక చారిత్రక, గణితశాస్త్ర, విజ్ఞానాత్మక విషయబోధనలో ముందడుగు వెయ్యడం జరుగుతుంది. ఇక్కడచెప్పిన మూడు దశలలోను రెండవ భాష, మూడవ భాషల ప్రస్తా రాలేదు. దానికి కారణం ఈ దశలు అయిపోయేవరకు పరభాషా భారం పడకుండా చూచి బుద్ధికుశలతతో పాటు విజ్ఞానాత్మక విషయైక్యం సాధించాలన్నలక్ష్యమే.

ఇక ఉన్నత విద్యాదశ. ఈ దశలో ఇది వరకే స్థిరపడ్డ భావపుష్టిని విచేచనతో పరిశీలించే దృష్టిని విద్యార్థిలో కల్గించాలి. దీనికి శాఖీకరణ ఇక్కడే మొదలు కావాలి. ఇదిఅతనిలో జ్ఞానతృష్ణకల్గించి విమర్శనాత్మకంగా సొంతంగా ఆలోచించి, తన జ్ఞానాగారాన్ని విస్తృత పరచే విధంగా ఉండాలి. ఇప్పుడే పరభాషా బోధన కూడా మొదలవుతుంది. ఇది కొత్త ప్రకటనా సాధనంగా ఉపయోగపడుతూ విద్యార్థిలో ఉత్సాహాన్ని పెంపొందిస్తూ వేరే భాషజ్ఞులు వ్రాసిన పుస్తకాలు చదివి లాభం పొందే అవకాశం కలిగిస్తుంది.

ఇకపోతే విషయ శాఖీకరణ అంటే ఏమిటి? వృత్తి విద్య, భౌతికశాస్త్రాలు, జీవశాస్త్రాలు, గణితశాస్త్రాలు మొదలగు వానిని ప్రత్యేకంగా అభ్యసించడం శాఖీకరణ అనవచ్చు. ఇందువలన విద్యార్థి తను జీవితరంగంలో ప్రవేశించడానికి అర్హతపొందే వీలు ఏర్పడుతుంది. ఇంతటితో ఆపి ఏవృత్తిలోనైనా ప్రవేశించడానికి ఈ ఉన్నత పాఠశాలా విద్య సరిపోవాలి. ఇలా చెయ్యడంలో మానవ శక్తి సామర్థ్యాలను వృధాకాకుండ ఉత్పత్తి సాధక కార్యకలాపాల్లోకి నుళ్ళించవచ్చు. ఇది అయిపోయ్యేటప్పటికి విద్యార్థిలో తాను ముందు ఏం చెయ్యదలుచుకున్నాడో తన ప్రజ్ఞాశక్తులను ఎలాంటి భవిష్యత్తు అనువుగా ఉంటుందో నిర్ణయించుకోగలుగుతాడు.

ఇప్పటివరకు ప్రతిపౌరుడు చదివి తీరాలి. దానికై ప్రభుత్వం ఉచిత నిర్బంద విద్యా సౌకర్యాలు ఏర్పరచాలి. ఉచితమంటే కేవలం బోధనం చెల్లింపు లేనిదేకాదు. ఉచితభోజన, వసతి, విద్యాపరికర, పుస్తక సౌకర్యాలు ఉన్నదే.

ఈ నాలుగు దశలు దాటిన తర్వాత వచ్చే దశ కళాశాల విద్యాదశ. ఇక్కడి విద్యావిధానం రెండురకాలుగా విభజించవచ్చు ఒకటి కేవలం ప్రయోజనాత్మక మూడు సంవత్సరాల 'బాచిలర్ కోర్సు', రెండవది సైద్ధాంతిక పరిశోధనాత్మక ఐదు సంవత్సరాల 'మాస్టర్స్ కోర్సు' ఈ విభజన సాంకేతికవిద్య, కళలు, విజ్ఞానవిద్యలు సాంఘిక శాస్త్రాలు మొదలైన సర్వవిషయాలలోను జరగవచ్చు. 'బాచిలర్ కోర్సు' పూర్తి చేసినవారు మాధ్యమిక విద్యవరకు బోధకులుగాను, మరి ఏ యితర 'జూనియర్ ఉద్యోగాల' లోను (ఉదా. జూనియర్ డాక్టర్, జూనియర్ ఇంజనీరు) చేరే అవకాశం ఉండాలి. బోధకులుగా చేరవలిన వారికి 'బోధక శిక్షు' తొమ్మిది నెలలో గరపవచ్చు.

ఉన్నత విద్యాబోధనలోను సీనియర్ ఉద్యోగస్థులుగాను, 'మాస్టర్స్ కోర్స్' పేరిన పాఠ్యాంశాలు చేరవచ్చు. క్రీడావిద్య, టైనోగ్రఫీ, గ్రంథాలయకరణ మొదలైనవాటిని 'బాచిలర్ కోర్సు' లకే పరిమితం చెయ్యవచ్చు

మాస్టర్స్‌కోర్సు కేవలం పుస్తకాలపై ఆధారపడిన కోర్సు కాక విద్యార్థి-ఉపాధ్యాయుల ఆలోచనలను వాళ్ళను అందుబాటులో ఉన్న కొత్తజ్ఞానాన్నిగూడ పరిగణనలోకి తీసుకొన్నది విద్యార్థిలో కొత్తజ్ఞానాన్ని సృష్టించే శక్తి ఎదురచేసగా ఉండాలి. ఈ కోర్సు కాగానే పరిశోధనాపిగ్రీ కోసం పనిచేసే అర్హత ఎర్పడాలి. విద్యార్థి మాస్టర్‌కోర్సులో పరిశోధనాత్మక దృష్టి బాగా కనబరిస్తే అవసరమైన సమయనిబంధన లేకుండా పరిశోధనలో ప్రవేశపెట్టవచ్చు. ఎన్నోదేశాల్లో 'ఉన్నత విద్యానంతరమే మరి ఏ ఉన్నత డిగ్రీలు లేకుండా పరిశోధనా పట్టాకోసం కృషిచేస్తాడు విద్యార్థి. ఇక్కడ అనుకొన్న మాస్టర్స్‌కోర్సును తుట్టి పరిశోధనా రంగంలో ఎలాగంగా పరిగణించవచ్చు.

ఇలా చెయ్యడంలో ముఖ్యోద్దేశం-వ్యక్తి జీవితంలో 15నుండి 25 సంవత్సరాలవరకు ఉన్న సృజనాత్మకదశను పుస్తకాల భజనకు గాక జ్ఞానసృజనకు, దేశావసరాలకు ఉపయోగపడేటట్లు చూడడం.

ఇప్పటివరకు మనం సప్తాంశాలలో ముఖ్యమైన విద్యాధ్యాస కాల పరిమితి విద్యావిషయాల గురించి చర్చించాం. మిగతా ఐదు విషయాలు ఒకరకంగా అంతర్గతంగా వాటికి సాధనాలుగా ఉన్న వన్న సంగతి మనకు తెలుసు. బోధనా పద్ధతులు వివిధదశలలో లక్ష్యాలకు అనుగుణంగా మారుతూ పై నొకసారి అన్నట్లు 'పుస్తకాల చదువు' కన్నా 'పిల్లల చదువు' అన్న విషయం మనసులో ఉంచుకొని జరగాలి. వీటికి అనుగుణంగా అవసరమైన పుస్తక పరిక

రాలు పీరివిగా దొరకాలి. అధ్యాపక అభ్యాసక సంబంధాలు గూడ ఇవ్వ లక్ష్యసిద్ధి అనుగుణంగా జ్ఞానాన్వేషక మార్గదర్శక ధోరణిలో ఉండాలి.

ఇక మిగిలింది పరీక్షా విధానం. పరీక్షించడం అనేది లక్ష్య సాధనమే. లక్ష్యంగాదు. ఇది చాలావరకు లక్ష్యాలకు అనుగుణంగా వివిధశాలలలో వివిధరూపాలను దాల్చవచ్చు. మౌఖిక పరీక్షలు (Viva Voce), వ్యాసపరీక్షలు, నిర్ణీతకాలబద్ధమైన వ్రాతపరీక్షలు, గోష్ఠులలో పాల్గొనడం మొదలైనవి నిరంతరంజరుగుతూ విద్యార్థిని ఎల్లప్పుడూ అప్రమత్తతతో ఉంచి, బోధనా పద్ధతిలో భాగమూ అన్నట్లు కొన సాగాలి.

కళాశాల విద్యావిధానంలో కొత్తపోకడలు

పైన వర్ణించిన విధానం అమలుజరపాలంటే చాలా కాలం పడుతుంది. పైపెచ్చు ఉద్యోగాలలోఉండి చదవదల్చుకున్నవారికి అనువర్తించదు అలాంటివాళ్ళు విద్యార్హతలను పెంచుకోవాలంటే వేరే మార్గాలను గురించి గూడా ఆలోచించాలి. ఈ మధ్యనే అమెరికా, ఇంగ్లాండులాంటి దేశాలలో ప్రవేశపెట్టిన 'కుడ్యరహిత విశ్వ విద్యాలయం' (university without walls, open university అనేది ప్రైవేట్‌గా చదవదల్చిన వారికి ఉపయోగపడుతుంది. ఈ కళాశాల చదువుకు పైన చెప్పిన కళాశాల చదువుకు గమ్యం ఒకటే గాని గమనమేవేరు. ఇటువంటి వారిని ఏస్క్రీనింగ్ టెస్టుతో నిమిత్తం లేకుండా వారి అనుభవం, జ్ఞానస్థాయి, పరిపక్వతలనుబట్టి వాళ్ళు తీసుకోదగ్గ కోర్సులు నిర్ణయించవచ్చు. వాళ్ళ అధ్యయనం ముఖ్యముగా ఉత్తర ప్రత్యుత్తరాలు, రేడియో టెలివిజన్ల ద్వారా జరుగుతుంది. అప్పుడప్పుడు అధ్యాపకులను వ్యక్తిగతంగా కలవడం, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చిన్నకోర్సులు తీసుకోవడం గూడా జరుగ

వచ్చు. ఒకొక్కప్పుడు ఎలాంటి విద్యా బోధన లేకుండానే వారి వారి రంగాలలో వారి నిష్ణాతను బట్టి వారిక డిగ్రీలు ఇవ్వవచ్చు ఉదా-మిన్నెసోటా మెట్రోపాలిటన్ స్టేట్ కాలేజిలో ఒక యాభై ఏళ్ళ వనితకు ఆమె వ్రాసిన కవిత్వాధారంగానే డిగ్రీ యివ్వడం జరిగింది

ఏ విద్యా విధానమైనా సాంఘిక అవసరాలను బట్టి దాని ప్రగతికి దారితీసే విధంగా ఎప్పటికప్పుడు నూతన పంథాలు తొక్కుతూ ఉండాలి. అప్పటికిగాని అది లక్ష్యసిద్ధికి అనుగుణమైన జీవవిద్యా విధానం కానేరదు.

—:o o:—

తెలుగు సాంస్కృతిక సంవత్సరము 1975

Check List

Book Number	MBOIP248	Date	23/12/24
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CT, IV, 49		
Missing Pages	NO		
Prepared By	Swathi	Cutting By	Swathi
Scanned By	Ch. Ramya	Pages	59